




# మనం
## ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

బుధవారం | 05 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 11


# లీకేజీ ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి

### టెన్త్ పరీక్షలప విద్యాశాఖా మంత్రి సమీక్ష
### అప్రమత్తంగా ఉన్నాం : కలెక్టర్

**ఖమ్మం, ఏప్రిల్ 4(మనం బ్యూరో)** రాష్ట్రంలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షలో ప్రశ్న పత్రాల లీకేజీ సంఘటనలు పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉంటూ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న 10వ తరగతి పరీక్షలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత రెండు రోజులుగా 10వ తరగతి ప్రశ్నా పత్రాలు లీకేజీ కావడం పట్ల కలెక్టర్ లు, పోలీస్ కమిషనర్, ఎస్పీలు అప్రమత్తం కావాలని, భవిష్యత్తులో ఎట్టి పరిస్థితుల్లోనూ ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కట్టుదిట్టమైన ఏర్పాట్లు తీసుకోంటూ పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. 10వ తరగతి పరీక్షల నిర్వహణ లో దాదాపు 57 వేల మంది విధులు నిర్వహిస్తున్నారని, ఒకరిద్దరు చేసిన తప్పిదాలతో పిల్లలు, తల్లి దండ్రులు ఆందోళనకు గురవుతున్నారని మంత్రి తెలిపారు. పరీక్ష ప్రారంభించిన తర్వాత పేపర్ బయటకు వచ్చిందని, దీని వల్ల ప్రభుత్వానికి అనవసరంగా చెడ్డ పేరు వస్తుందని మంత్రి తెలిపారు. పరీక్షా కేంద్రాల ప్రాంతాల్లో అత్యంత కఠినంగా 144 సెక్షన్ అమలు చేయాలని, ప్రతి పరీక్షా కేంద్రంలో సెక్యూరిటీ టైట్ చేయాలని, పరీక్షా కేంద్రాల లోపలికి ఎవరికి సెల్ ఫోన్ లను అనుమతించ రాదని, జిల్లా కలెక్టర్ లు, తహసిల్దార్ లు సైతం సెల్ ఫోన్ తీసుకోని 2లో...

# జగ్జీవన్ రామ్ జీవితం ఆదర్శనీయం

### – రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



**ఖమ్మం, ఏప్రిల్ 3(మనం బ్యూరో) :** దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని, సమాజ హితం కోసం వారు చేసిన సేవలు మహోన్నతమైనవని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కొనియాడారు. నేడు బుధవారం బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా వారు దేశానికి చేసిన సేవలను మంత్రి పువ్వాడ స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్య సమరయోధుడిగా, గొప్ప రాజకీయవేత్తగా, సామాజిక సమానత్వం కోసం తన జీవితకాల పోరాటం చేసిన సంస్కరణ శీలిగా భారతదేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచివుండే గొప్ప దార్శనికుడు బాబు జగజ్జీవన్ రామ్ అని అన్నారు. తన సుదర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఉపప్రధాని పదవితో పాటు, పలు మంత్రిత్వ శాఖలు చేపట్టి ఆయా రంగాల్లో తనదైన ముద్రను, భారతదేశ పురోభివృద్ధికి పునాదులు వేసారని అన్నారు. బాబూజీ స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వం పేదలు, వెనుకబడిన వర్గాలు, గిరిజన, దళిత వర్గాల అభ్యున్నతి కోసం దేశం మునుపెన్నడూ ఎరుగని రీతిలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. దేశమే ఆశ్చర్యపోయే రీతిలో ఫలితాలు సాధిస్తున్నదని, పలు పథకాలతో పాటు తెలంగాణ ప్రభుత్వం దళితబంధు పథకాన్ని అమలు చేస్తూ, సామాజికంగా ఆర్థికంగా వివక్షకు గురైన దళితుల సమగ్రాభివృద్ధికి చర్యలు చేపడుతున్నదని పేర్కొన్నారు. దళితుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దళిత సంక్షేమ మోడల్ గా, నేడు దేశానికే ఆదర్శంగా నిలిచాయని తెలిపారు.



కొణిజర్ల, చింతకాని మండలాల్లో పంట నష్ట సర్వేను పరిశీలించి రైతులను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ గౌతమ్ (వార్త 2లో)



ఇల్లందు మండలంలో పంట నష్టం వివరాలను కలెక్టర్‌కు వివరిస్తున్న ఎంఎల్‌ఏ హరిప్రియ నాయక్ (వార్త 8లో)




## అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్ రామ్

నామ నివాళి

రామ్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

వివరాలు 5లో..

## జెఇఇ మెయిన్స్ పరీక్షా కేంద్రాల ఏర్పాట్లు పూర్తి

పిటీ కోఆర్డినేటర్ ఆర్.పార్వతీరెడ్డి

వివరాలు 5లో..

### భారీ వర్షం, పెనుగాలులతో నష్టపోయిన పంటల

# రైతులను ఆదుకోండి

- సీఎం కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే సండ్ర
- దెబ్బతిన్న పంట పొలాల ఫోటోలతో వివరాలు తెలిపిన ఎమ్మెల్యే



**సత్తుపల్లి, ఏప్రిల్ 4 (మనం న్యూస్) :** సత్తుపల్లి నియోజకవర్గంలో సంభవించిన పెనుగాలులతో కూడిన వర్షానికి నష్టం జరిగిన మామిడి ,మొక్కజొన్న తదితర పంటల రైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య హైదరాబాదు నందు ప్రగతి భవన్లో కలిసి కోరారు. చేతికొస్తున్న పంటలు పెనుగాలులు, వర్షం కారణంగా తీవ్రంగా నష్టం వాటిల్లిందని పంట నష్టం జరిగిన తీరును దెబ్బతిన్న పంట పొలాల ఫోటోలు వివరాలను ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అందజేసి రైతులను ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పై నమ్మకంతో సీతారామ ప్రాజెక్టు కొరకు సహకరించి నష్టపరిహారాన్ని పొందకు ముందే భూములను ఇచ్చిన సత్తుపల్లి మండల పరిధిలోని రుద్రాక్షపల్లి, బుగ్గపాడు, యాతలకుంట గ్రామాలకు చెందిన నిర్వాసిత రైతులకు ఆర్థిక శాఖ, ఇరిగేషన్ శాఖ లకు ఆదేశాల ఇచ్చి పరిహారాన్ని సత్వరంగా అందించాలని కోరారు. సీతారామ ప్రాజెక్టు పనుల పురోగతిపై సీఎంవో కార్యదర్శి స్మితా సబర్వాల్ కి ఆదేశాలు ఇచ్చి త్వరితగతిన పనులను పూర్తి చేసి నీరు అందించే విధంగా చూడాలని కోరారు....

# పంట నష్టం సర్వే త్వరగా పూర్తి చేయాలి

## క్షేత్ర స్థాయిలో సర్వేను పరిశీలించిన కలెక్టర్

**ఖమ్మం, ఏప్రిల్ 4(మనం బ్యూరో) :** క్షేత్ర స్థాయిలో పంట నష్టం సర్వే లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కొణిజేర్ల మండలం పల్లిపాడు, చింతకాని మండలం నాగిలిగొండ గ్రామాల్లో పర్యటించి, పంట నష్టాన్ని, క్షేత్ర స్థాయి సర్వే ప్రక్రియను తనిఖీ చేశారు. ఇటీవల అకాల వర్షాలు, వడగళ్ల వాన, ఈదురు గాలులతో జిల్లాలో జరగిన పంట నష్టం పై ప్రాథమిక నివేదిక ననుసరించి రైతు వారీగా పంట నష్టం వివరాలు అంచనా వేసి సమగ్ర నివేదిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పంట నష్టం వివరాల పై ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సర్వే చేపట్టి నివేదిక సిద్ధం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో రైతు వారీగా, కౌలు రైతు వివరాలతో సమగ్ర నివేదిక సమర్పించాలని, సర్వేలో గుర్తించిన అంశాలను నిర్ణిత ప్రొఫార్మాలలో బ్యాంక్ అకౌంట్ వివరాలతో సహా పొందుపరచాలని అన్నారు. పంట నష్టం నివేదిక ప్రభుత్వానికి నష్ట పరిహారంకు మంజూరు కు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రైతులతో ఎన్ని ఎకరాలు సాగు చేసింది, పంట ఎన్ని రోజులయింది, ఎంత మేర నష్టం జరిగింది అడిగి తెలుసుకున్నారు. కౌలు రైతులకు నేరుగా వారి ఖాతాల్లోనే



పరిహారం అందుతుందని అన్నారు. ఇప్పటి వరకు 8,958 రైతులకు సంబం 10,716.05 ఎకరాల సర్వే పూర్తయినట్లు కలెక్టర్ తెలిపారు. గింజ పూర్తిగా తయారవలేదని, ఎకరాకు 40 క్వింటాళ్ల దిగుబడి వచ్చేది, అకాల విపత్తుతో దిగుబడి 15 క్వింటాళ్ల మేర మాత్రమే వస్తుందని రైతులు కలెక్టర్ కు తెలిపారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా మండల ప్రత్యేక అధికారులు సిపిఓ శ్రీనివాస్, జిల్లా ఉపాధికల్పనాధికారి శ్రీరామ్, మండల తహశీల్దార్లు సైదులు, మంగీలాల్, ఎంపిడిఓ శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ ఏ.డి. బాబు రావు, మండల వ్యవసాయ అధికారి నాగయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్





**ఖమ్మం, ఏప్రిల్ 4(మనం బ్యూరో):** పదో తరగతి పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ స్థానిక నిర్మల్ హృదయ్ హైస్కూల్, ఎన్.ఎస్.సి. కాలనీ ప్రభుత్వ హైస్కూల్ లలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేశారు. పరీక్షల నిర్వహణకు కల్పించిన మౌళిక వసతులు పరిశీలించారు. విద్యార్థులు పరీక్షా వ్రాయు విధానము, సరళిని పరిశీలించారు. పరీక్ష కు హాజరైన విద్యార్థుల వివరాలను చీఫ్ సూపరింటెండెంట్ లను అడిగి తెలుసుకున్నారు. మాస్ కాపీయింగ్ జరుగకుండా పర్యవేక్షించాలని ఇన్విజిలెటర్స్ ను ఆదేశించారు. పరీక్షా హాలులో నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, వెలుతురు ఉండాలని, త్రాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ఫోన్ అనుమతించరాదని, సమీపంలో ఎటువంటి జీరాక్స్ సెంటర్లు ఉండరాదని, 144 సెక్షన్ పటిష్టంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రంలోకి చీఫ్ సూపరింటెండెంట్ తో సహా ఎవ్వరికీ సెల్ ఫోన్ అనుమతి లేదని, ఇది ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. వైద్య శిబిరాన్ని



పరిశీలించి, వేసవి దృష్ట్యా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. సిట్టింగ్ స్క్వాడ్ అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూడాలని అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లీకేజీ ఘటనలు పునరావృతం కాకుండా...

(మొదటి పేజీ తరువాయి)

వెళ్ళవద్దని తెలిపారు. 10వ తరగతి జవాబు పత్రాల రవాణా సమయంలో స్థానిక పోస్టల్ అధికారులకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. మిగిలిన 4 పరీక్షలు సజావుగా జరిగే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, జిల్లాలో పోలీసుల ఆధ్వర్యంలో అదనపు పేట్రోలింగ్ చేయాలని, క్షేత్రస్థాయి వరకు ఎక్కడా అలసత్వం జర్గకుండా అప్రమత్తం వహించాలని తెలిపారు. ప్రశ్న పత్రాల లీకేజీ లకు పాల్పడిన ప్రభుత్వ ఉద్యోగుల పై అత్యంత కఠినంగా శిక్షిస్తామని, విద్యా శాఖ పరిధిలో ఉన్న ఉద్యోగులను సర్వీస్ నుంచి తొలగించడం జరుగుతుందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, పరీక్షా కేంద్రాల్లోకి చీఫ్ సూపరింటెండెంట్, డిఇఓ సహా ఎవ్వరికీ సెల్ ఫోన్ అనుమతించడం లేదని తెలిపారు. వైద్య శిబిరం నిర్వహిస్తున్న, వైద్య సిబ్బందిని తనిఖీలు చేస్తున్నట్లు ఆయన అన్నారు. పంచాయతీ కార్యదర్శి, మునిసిపల్ సిబ్బంది తో పరీక్షా కేంద్రం పరిసరాల్లో అప్రమత్తంగా ఉంటున్నట్లు, ఎంపీడీఓ, తహసిల్దార్లు పరీక్షా కేంద్రాల సందర్శన చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ మాట్లాడుతూ, పటిష్టమైన బందోబస్తు చేపడుతున్నట్లు, ఓపెన్ ఏరియా ఉన్న పరీక్షా కేంద్రాల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉంటున్నట్లు తెలిపారు. పేపర్ల రవాణాకు గట్టి బందోబస్తు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జిల్లా రెవిన్యూ అధికారిణి శిరీష, జిల్లా విద్యా శాఖాధికారి సోమశేఖర శర్మ, అదనపు డిసిపి ఏ.ఎస్.సి. బోస్, ఎసిపిలు గణేష్, బస్వా రెడ్డి, రెహ్మాన్, ప్రసన్నకుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలి మృతి

**తిరుమలాయపాలెం ఏప్రిల్ 4 (మనం న్యూస్) :** మండలంలోని బచ్చోడు తండకు చెందిన గూగులోత్ జముకు 85 సంవత్సరాలు అనే వృద్ధురాలు కుమారులు లేకపోవడంతో ఆమె కుమార్తె మరిపెడ మండలంలో ఉండగా సోమవారం పెన్షన్ తీసుకునేందుకు తన మనవడుతో మోర్ సైకిల్ పై వచ్చి బీరోలు ఆంధ్ర బ్యాంకులో పెన్షన్ తీసుకొని మరిపెడ బంగ్లా వెళుతుండగా హస్నాబాద్ సమీపంలోకి వెళ్లేసరికి ఆమె మోటర్ సైకిల్ పై నుండి కింద పడటంతో తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది మృతురాలు కుమార్తె ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై వరాల శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# జంపాల రామనాథం ఆశయాలను కొనసాగిస్తాం

**తిరుమలాయపాలెం ఏప్రిల్ 4 మనం న్యూస్) :** సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు జంపా ల పెద్ద రామనాథం ఆశయాలను కొన సాగిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ పేర్కొన్నారు సోమవారం తాళ్ళచెరువు గ్రామానికి చెందిన బాల



రామనాథంఆకస్మికంగా మృతి చెందాడు మృతి వార్త తెలుసుకున్న సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండి రమేష్ రామనాథం బౌతికయాని సందర్శించి ఎర్రజెండా జెండా కప్పి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ రామనాథం తన పుట్టిన దగ్గర నుంచి ఇది శ్వాస వరకు పార్టీ పట్ల అంకితభావంతో పనిచేశాడని ఆయన పేర్కొన్నారు ఎర్రజెండా బాట సిపిఎం పార్టీలో కొనసాగాలని మన చనిపోయేంతవరకు కూడా ఎర్రజెండా బాటలో పయనించాలని ఆయన లేని లోటు పార్టీకి తీరని లోటని ఆయన అన్నారు యొక్క కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎస్ డి జియావుద్దీన్ రావుల వెంకటరామిరెడ్డి తుళ్లూరి నాగేశ్వరరావు వే గినాటి వెంకట్రావు చిగురుపాటి ఉపేందర్ శ్రీను రమేష్ పాల్గొన్నారు.

# కండక్టర్ ను హత్య చేసిన భర్త ఆత్మహత్య

**ఖమ్మం క్రైమ్, ఏప్రిల్ 4(మనం న్యూస్) :** భార్యను చంపిన కసాయి ఆత్మ హత్య చేసుకున్నాడు. తల్లి, తండ్రి మరణంతో వారి కుమారులు అనాధలయ్యారు. దుఃఖాన్ని దిగమింగుకునే కుమారుడు పదో తరగతి పరీక్షలు రాస్తున్న పరిస్థితి. ఖమ్మం నగరంలో ఆర్టీసీ ఖమ్మం డిపో మహిళా కండక్టర్ ఎక్కిరాల దేవమణి ని



హత్య చేసిన ఆమె భర్త ఇనుప నూరి రాంబాబు(38) మంగళవారం సాయంత్రం ఆత్మహత్య చేసుకున్న విషయం వెలుగుచూసింది. రాంబాబు(38) రైలు పట్టాలపై శవంగా పడి ఉన్న ఫోటోలు ఖమ్మంలో పలు వాట్స్ ప్ గ్రూపుల్లో వచ్చాయి. ఖమ్మం సమీపంలో జరిగినట్లు అనుమానించినప్పటికి ఇక్కడ కాదని స్థానిక ప్రభుత్వ రైల్వే పోలీస్ అధికారులు తెలిపారు. గుంటూరు జిల్లా మంగళగిరి – తెనాలి ప్రాంతంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు అతని బంధువులు తెలిపారు. తల్లి, తండ్రి మరణంతో ఇద్దరు పిల్లలు అనాధలయ్యారు.

# రాష్ట్ర స్థాయి కి ఎంపికైన జిజ్ఞాస ప్రాజెక్టులు

**ఖమ్మం, ఏప్రిల్ 4(మనం న్యూస్):** జిల్లా కేంద్రం లోని ఖమ్మం ఎస్ ఆర్.బి.జి.ఎన్.ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థుల జిజ్ఞాస కేంద్రక పరిశోధన ప్రాజెక్టులు త్వరలో కళాశాల విద్యా కమీషనరేట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. మోహ్మద్ జాకీరుల్లా తెలిపారు. ఇంగ్లీష్, బాటని , భౌతిక శాస్త్రం, జువాలజి, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ , హిస్టరీ, గణితం, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగాల నుంచి ఎంపికైనట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# తీర్థాల పాఠశాలకు క్రీడా సామాగ్రి పంపిణీ

**ఖమ్మం రూరల్,ఏప్రిల్ 4(మనం న్యూస్):** ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు సర్పంచ్ తేజావతు బాలకృష్ణ విద్యా కమిటీ చైర్మన్ సతీష్ క్రీడా సామాగ్రిని మంగళవారం పంపిణీ చేశారు. విద్యార్థులకు విద్యతోపాటు ఆటల్లో కూడా నైపుణ్యం ఉండాలనే సంకల్పంతో వాలీబాల్, క్రికెట్ కిట్, క్యారం బోర్డ్ ,చెస్, ఆడపిల్లల కోసం రింగులు, తాళ్ళను అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తూ విద్యాప్రమాణాలను మెరుగుపరిచారన్నారు. విద్యార్థులను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ నాగేశ్వరరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో కార్మిక, కర్షక సంఘర్ష్ ర్యాలీ

## – ఖమ్మం జిల్లా నుంచి వందలాదిగా తరలి వెళ్ళిన రైతులు, కార్మికులు



**ఖమ్మం, ఏప్రిల్ 4 (మనం న్యూస్) :** వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధర స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం నిర్ణయం చేసి చట్టబద్ధత కల్పించాలని, దేశవ్యాప్తంగా రైతు రుణమాఫీ అమలు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు పార్లమెంట్ నుంచి ఉపసంహరించుకోవడం, ఉపాధి హామీ పథకంకు కేంద్ర బడ్జెట్ లో నిధులు కోత, ఆహార భద్రత పథకాలకు అవసరమైన నిధులు కేటాయింపు, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం, లేబర్ కోడ్లు రద్దు డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 5న ఢిల్లీ లో జరిగే కార్మిక, కర్షక సంఘర్ష్ మహా ప్రదర్శనకు ఖమ్మం జిల్లా నుంచి వందలాది మంది మంగళవారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా కార్మిక, కర్షక మహా ప్రదర్శన జరుగుతుందని, వ్యవసాయ రంగం కార్పొరేట్ కంపెనీలు పరం కాకుండా అడ్డుకునేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రైతులు శ్రామిక ప్రజల గళం ఢిల్లీ లో వినిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మేరుగు సత్యనారాయణ, సిఐటియు జిల్లా నాయకులు వై. విక్రం, యర్రా శ్రీనివాసరావు, రాయల వెంకటేశ్వరరావు, ఎస్ కె మీరా, విఠల్, చెరకుమల్లి కుటుంబరావు, ఉమా, కందుల భాస్కరరావు, సంక్రాంతి నర్సయ్య వందలాది మంది రైతులు కార్మికులు పాల్గొన్నారు.

# పది పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన సిఐ ముత్యం రమేష్



**మణుగూరు, ఏప్రిల్ 4 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న పది పరీక్ష కేంద్రాలను మణుగూరు సబ్ డివిజన్ డీఎస్పీ ఎస్.వీ రాఘవేందర్ రావు ఆదేశాలతో సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్ పరిశీలించారు.మంగళవారం మండలంలోని సీ–టైప్ ఎక్సలెంట్ పబ్లిక్ స్కూలో జరుగుతున్న పది పరీక్ష కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేపట్టారు.ఆయా గదుల్లో తిరుగుతూ,పరీక్ష నిర్వహణ తీరును పర్యవేక్షించారు.అనంతరం విద్యార్ధులకు కల్పించిన సౌకర్యాలు ఏవిధంగా ఉన్నాయని సంబంధిచిన అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు తెలిపారు.పరీక్షా కేంద్రంలోని పరిసర ప్రాంతాల్లోని జీరాక్స్ సెంటర్లను మూసివేయాలని,పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అవసరమైన కనీస వసతులు సమకూర్చాలని సంబంధిత అధికారులకు సూచించారు.పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.పది పరీక్ష కేంద్రాల పరిశీలనలో ఎస్సులు రాజ్ కుమార్,బట్ట పురుషోత్తం,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పదోతరగతి హిందీ పరీక్ష



**మధిర, ఏప్రిల్ 4 (మనం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం జరిగిన పదో తరగతి హింది ఎక్సమ్ మధిర, ఎర్రుపాలెం మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా ముగిసిందని ఎంఈఓ వై ప్రభాకర్ రావు తెలియజేశారు. మధిర మండలంలో మొత్తం ఐదు పరీక్ష కేంద్రాలలో 1037 మంది విద్యార్థులు పరీక్ష రాయవలసి ఉండగా 1032 మంది పరీక్ష రాశారు. ఐదుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఈఓ వై ప్రభాకర్ తెలియజేశారు. అదేవిధంగా ఎర్రుపాలెం మండలంలోని మూడు పరీక్ష కేంద్రాల్లో మొత్తం 514 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 511 మంది విద్యార్థులు హాజరయ్యారు. ముగ్గురు మాత్రమే గైర్హాజరైనట్లు ఎంఈఓ ప్రభాకర్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. పదో తరగతి పేపర్ లీకేజ్ విషయం రాష్ట్ర అంతట సంచలనంగా మారిన తరుణంలో మధిర, ఎర్రుపాలెం మండలాలలో పోలీస్ వారి సహకారంతో ఉన్నతాధికారుల పర్యవేక్షణలో రెండు ఎగ్జామ్స్ ను ప్రశాంతంగా పూర్తి చేసినట్లు ఎంఈఓ ప్రభాకర్ తెలియజేశారు. ఇక ముందు జరగబోయే ఎగ్జామ్స్ కూడా పకడ్బందీ ఏర్పాట్ల మధ్య నిర్వహించనున్నట్లు ఎంఈఓ తెలియజేశారు.

# రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్‌గా బెల్లంకొండ శరత్

**కూసుమంచి, ఏప్రిల్ 4 (మనం న్యూస్) :** ఖమ్మం జిల్లా కూసుమంచి మండలానికి చెందిన బెల్లంకొండ శరత్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ గా నియమిస్తున్నట్లు నేషనల్ హెడ్ మను జైన్ ఒక ప్రకటన లో తెలిపారు. బెల్లంకొండ శరత్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జాతీయ అధ్యక్షులు బివి శ్రీనివాస్, ఇంచార్జీ కృష్ణ , ఆదేశాల మేరకు కార్యక్రమాలు చేస్తానని చెప్పారు. రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి కి, సోషల్ మీడియా హెడ్ ప్రశాంత్ కి, మరియు రేష్మా కి, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పచెప్పిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. సోషల్ మీడియా వేదిక ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు తెలియజేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. బెల్లంకొండ శరత్ నియామకాన్ని మండల కాంగ్రెస్ నాయకులు హఫీజ్, మట్టి గురవయ్య, దాసరి వెంకన్న, సూర్యనారాయణ రెడ్డి, కనకం మైసయ్య, పెంద్ర అంజయ్య, కొండ శ్రీను, వినోద, గుండా భూపాల్ రెడ్డి ,బండారుపల్లి శీను , బెల్లంకొండ కిరణ్, సైదా,హరినాథ్ , రాజేష్ తదితరులు అభినందనలు తెలిపారు. రాష్ట్ర కన్వీనర్ గా బెల్లంకొండ శరత్ కు రావడం సంతోషంగా ఉంది అనీ అన్నారు రానున్న రోజుల్లో మంచి పదవిలో ఉండాలని కోరుకున్నారు.



# మహిళకు ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే మెచ్చా



**దమ్మపేట, ఏప్రిల్ 4 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మందలపల్లి ప్రకాష్ నగర్ కాలనీకి చెందిన నాయుడు మల్లేశ్వరి పనికి ఆహార పథకం లో భాగంగా పనిచేస్తున్న తరుణంలో గడ్డ పలుగు కంటికి తగలడంతో తీవ్రంగా గాయపడటం జరిగింది మెరుగైన వైద్యం కొరకు సరోజినీ నాయుడు కంటి ఆసుపత్రికి వెళ్ళగా వాల్ డ్యామేజ్ అయినట్టు తెలియజేయడం జరిగింది ఈ విషయాన్ని నాయుడు రామారావు ద్వారా బి ఆర్ ఎస్ పార్టీకి దృష్టికి తీసుకు వెళ్ళటంతో వెంటనే స్థానిక ఎమ్మెల్యే మచ్చా నాగేశ్వరరావు స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం 6000 రూపాయలను ఆర్థిక సహాయం అందజేయటం జరిగింది ఈ ఆర్థిక సహాయాన్ని స్థానిక బి ఆర్ ఎస్ నేతలు ద్వారా అందజేయటం జరిగింది ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యేకు రుణపడి ఉంటామని వారు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ అధ్యక్షులు ఆకుల కృష్ణారావు కాకాని బాబురావు చింతలచెరువు రమేష్ కొల్లు శేఖర్ నాయుడు రామారావు మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎస్కె బుడే తదితరులు పాల్గొన్నారు

# రైల్వే పట్టాలు దాటుతున్న వారికి అవగాహన కల్పించిన ఆర్పీఎఫ్ అసిస్టెంట్ సబ్ ఇన్స్‌పెక్టర్



**మధిర, ఏప్రిల్ 4 (మనం న్యూస్):** రైల్వే పట్టాలను దాటుతున్న సందర్భంలో అనేక ప్రమాదాలకు ప్రయాణికులు గురి అవ్వడం వల్ల వికలాం గులుగాను, ప్రాణాలు కోల్పోతున్న వారు ఎంతోమంది ఉన్నారు. వీటిపై ప్రయాణికులు అవగాహన కలిగి ఉండాలని కాలి వంతెన , ఆర్ఓబి దగ్గర మాత్రమే రైల్వే పట్టాలను దాటవలసిందిగా సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ కె ప్రసన్నకుమార్ మధిర రైల్వే స్టేషన్ మరియు రైల్వే గేట్ ప్రాంతాల్లో రైల్వే పట్టాల దాటుతున్న వారికి అవగాహన కలిగించారు. ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ లో పట్టాలు దాటుతూ ప్రమాదంలో ఒకరు వృద్ధుడు చేయని కోల్పోవడం జరిగిందని ఇటువంటి ప్రమాదాలను నివారించేందుకు భాగంగా సిఆర్పి ఆధ్వర్యంలో అవగాహనను మధిర రైల్వే స్టేషన్ ప్రయాణికులకు కలిగించారు. ప్రతి ఒక్కరు అవగాహనతో బ్రిడ్జిను ఉపయోగించి మాత్రమే పట్టాలను దాటాలి అని రైల్వే హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ రెడ్డి ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

# ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం




**మధిర, ఏప్రిల్ 4 (మనం న్యూస్):** మధిర మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారి రమేష్ పుట్టినరోజు సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలోని వృద్ధులకు మతిస్థిమితం కోల్పోయిన వారికి అనాధలకు మహోన్నతమైన అన్నదానం నిర్వహించారు మునిసి పాలిటీ సిబ్బంది. ఈ సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి ఆర్కే పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న రమేష్ కు శుభాకాంక్షలు తో అభినందనలు తెలియజేస్తూ ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి ఎల్లప్పుడూ తోడుగా ఉంటూ అనేకవార్లు సహాయం అందించిన రమేష్ కి వారి కుటుంబీకులకు మరియు మున్సిపాలిటీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

- జగ్జీవన్ రామ్ కు 'నామ' నివాళి
- జగ్జీవన్ రామ్ అసమాన ప్రతిభావంతులు
- దేశ రాజకీయాల్లో కీలక భూమిక
- జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి
- యువతకు బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు పిలుపు



**ఖమ్మం, ఏప్రిల్ 4 (మనం బ్యూరో) :** పీడిత, తాడిత ,అట్టడుగు వర్గాల శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఘనంగా నివాళులర్పించారు.జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎంపీ నామ ఈ మేరకు మంగళవారం ఇక్కడ ఓ ప్రకటన విడుదల చేశారు. అసమాన ప్రతిభ కలిగిన అతికొద్ది మందిలో ఆయన ముఖ్యులని అన్నారు.ఆయన కుమార్తె మీరా కుమార్ గతంలో లోక్ సభ స్పీకర్ గా పని చేసిన విషయాన్ని నామ గుర్తు చేశారు. బాబు జగ్జీవన్ రామ్ అంచెలంచెలుగా ఎదిగి దేశ రాజకీయాల్లో కీలక భూమిక పోషించారని అన్నారు. పార్లమెంట్ లో తన వాగ్దాటితో మన్ననలు పొందారన్నారు.ఏ పదవి చేపట్టినా ఆ పదవికే వన్నె తెచ్చిన అసమాన ప్రతిభావంతుడని కొనియాడారు.దళితులకు రాజ్యాంగ పరంగా దక్కాల్సిన హక్కులను పోరాడి సాధించారని పేర్కొన్నారు. భారత ఉప ప్రధాని పదవి అధీష్టించి, దేశ ప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచారని నామ కొనియాడారు. 50 ఏళ్లపాటు నిరంతరాయంగా ఎంపీ గా ప్రపంచ రికార్డు సాధించారన్నారు.బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ఎంతో ఉత్సాహంతో ఉద్యమాల్లో పాల్గొన్నారని అన్నారు. దేశంలో హరిత విప్లవాన్ని విజయవంతం చేయడంలో జగ్జీవన్ రామ్ కీలకపాత్ర పోషించారని పేర్కొన్నారు. దళిత హక్కుల కోసమే కాదని, మానవతా కార్యక్రమాల్లోనూ ఎంతో చురుకుగా పాల్గొనేవారని నామ గుర్తు చేసుకున్నారు. గాంధీ తో ఏకాభిప్రాయం కలిగే ఉండేవారని, సత్యాగ్రహం, శాసనోల్లంఘనోద్యమం, క్విట్ ఇండియా వంటి కీలక ఉద్యమాల్లో జగ్జీవన్ రాం ,గాంధీ వెంట నడిచారని పేర్కొన్నారు. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని నామ నాగేశ్వరరావు యువతకు పిలుపునిచ్చారు.

# జేఈఈ మెయిన్స్ పరీక్షా కేంద్రాల ఏర్పాట్లు పూర్తి

## – సిటి కోఆర్డినేటర్ ఆర్. పార్వతీరెడ్డి



**ఖమ్మం, ఏప్రిల్ 4 (మనం బ్యూరో) :** జాతీయ స్థాయిలో ఎన్.టి.ఎ. వారు నిర్వహించే జేఈఈ మెయిన్స్, బి.ఆర్క్ రెండవ విడత 2023 పరీక్షలకు ఖమ్మం జిల్లాలో (3) పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని సిటి కోఆర్డినేటర్ ఆర్. పార్వతీరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష కేంద్రాలుగా ఖమ్మం కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో 1236 మంది విద్యార్థులు, విజయ ఇంజనీరింగ్ కాలేజి, తణికెళ్ళలో 440 విద్యార్థులు ఎస్.బి.ఐ.టి. పాకబండ బజార్‌లలో 2092 విద్యార్థులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏప్రిల్ 12న బి.ఆర్క్ పరీక్ష, 6,8,10,11,13, 15 తేదీలలో జేఈఈ మెయిన్స్ పరీక్షలు మొదటి షిఫ్ట్ ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు రెండవ షిఫ్ట్ మధ్యాహ్నం 3 గంటల నుండి 6 గంటల వరకు జరుగుతాయన్నారు. పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందు చేరుకోవాలని, ఉదయం 8.30 గంటలకు, మధ్యాహ్నం పరీక్షకు 2.30 గంటలకు పరీక్ష కేంద్రం గేట్లు మూసివేస్తారని సూచించారు. టి.సి.ఎస్. వారు నిర్వహించే ఈ పరీక్షలో ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి పరీక్షను నిర్వహించడం జరుగుతుందని, ఆధార్ కార్డుతో బొటనవ్రేలి ముద్ర అనుసంధానం చేయబడి ఉంటుందని, రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత మాత్రమే విద్యార్థి పరీక్ష రాసే స్థానం నిర్దేశించబడుతుంది. కాబట్టి అభ్యర్థి కాకుండా వేరే వారు పరీక్ష రాసే అవకాశం ఎంత మాత్రం ఉండదన్నారు. జిల్లాలో మూడు కేంద్రాలలో విద్యార్థినీ, విద్యార్థులు మెయిన్స్ పరీక్ష రాయనుండగా పరీక్ష కేంద్రానికి వచ్చే విద్యార్థులు తప్పనిసరిగా వెంట తీసుకు రావాల్సినవి 2 పాస్‌పోర్ట్ ఫోటోలు, ట్రాన్స్‌పరెంట్ పెన్, అడ్మిట్ కార్డు, ఆధార్ కార్డు/ పాస్‌పోర్ట్/ రేషన్‌కార్డు గాని ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన వాటిల్లో ఏదైనా ఒక దానికి తీసుకు రావాల్సి ఉంటుంది. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించి పరీక్ష రాయడం మంచిదన్నారు. పరీక్షకు ముందు పరీక్షా కేంద్రాలను శానిటైజేషన్ జరిగించడం, జిఓబి నిబంధనలు పాటించడం జరుగుతుందన్నారు. పరీక్ష అనంతరం ప్రతీ విద్యార్థి పరీక్ష కేంద్రంలో ఇచ్చిన రఫ్ బుక్‌లెట్‌ను డ్రాప్ బాక్సులో వేయాలన్నారు. పరీక్షా కేంద్రాలను ఒకే సారి కాకుండా ముందుగానే వారికి ఇచ్చిన అడ్మిట్ కార్డులో ఇచ్చిన సమయం పాటించవలసి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా సిటి కోఆర్డినేటర్ ఆర్. పార్వతీరెడ్డి జేఈఈ మెయిన్స్ పరీక్ష రాసే విద్యార్థినీ, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# డిఫెన్స్‌లో ప్రైవేట్ కంపెనీలకు లైసెన్స్‌లు ఇచ్చారా?

## – బుందేల్ ఖండ్ లో కొత్తగా డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు ప్రతిపాదించారా?
## – కేంద్రాన్ని లిఖితపూర్వకంగా ప్రశ్నించిన ఎంపీ నామ నాగేశ్వరరావు

**ఖమ్మం, ఏప్రిల్ 4 (మనం బ్యూరో) :** భారత ప్రభుత్వం రక్షణ వస్తువుల తయారీకి సంబంధించి ప్రైవేట్ కంపెనీలు/ ఎంఎస్ఎంఈలకు ఏమైనా లైసెన్స్ లు జారీ చేసిందా ? అని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు లిఖితపూర్వకంగా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ విషయంలో ప్రైవేట్ కంపెనీలకు ఏమైనా ప్రోత్సహాకాలను అందజేస్తున్నట్లయితే వాటికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని తెలియజేయాలని కోరారు. అదే విధంగా బుందేల్ ఖండ్ లో 3వ డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ ను ఏర్పాటు చేయాలని కేంద్రంప్రతిపాదించిందా? అని నామ కేంద్రాన్ని ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను కూడా వెల్లడించాలని కోరారు. ఈ విషయమై కేంద్ర రక్షణ శాఖా మంత్రి అజయ్ భట్ సమాధానం ఇస్తూ మే, 2021 నుంచి కేంద్రం, ప్రైవేట్ భాగస్వామ్యంలో వంద శాతం రక్షణ వస్తువులు తయారీని ప్రోత్సహించడం జరుగుతుందని వెల్లడించారు. డిఫెన్స్ సెక్టార్ ను ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు రక్షణ రంగంలో పని చేస్తున్న 369 కంపెనీలకు మొత్తం 606 ఇండస్ట్రియల్ లైసెన్స్ లు మంజూరు చేసినట్లు కేంద్రం వెల్లడించిందని నామ పేర్కొన్నారు. దేశంలో రక్షణ పరిశ్రమకు సంబంధించి స్వదేశీ డిజైన్, అభివృద్ధి, రక్షణ పరికరాల తయారీని ప్రోత్సహించేందుకు సంస్కరణలు తీసుకువచ్చామని కేంద్రం తెలిపింది.విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు సంబంధించి 74 శాతం ఎఫ్ డి ఐని అనుమతించేలా నరళీకరణ చేశామని కేంద్రమంత్రి వెల్లడించారు. స్టార్టప్లు, మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెష్లతో కూడిన ఇన్నోవేషన్స్ ఫర్ డిఫెన్స్ ఎక్సలెన్స్ పథకాన్ని ప్రారంభించినట్లు కేంద్రం వెల్లడించింది. రక్షణ తయారీకి పెట్టుబడులు ఆకర్షించడం జరుగుతుందన్నారు. ఉత్తరప్రదేశ్, తమిళనాడులో ఒక్కొక్కటి చొప్పున రెండు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్లను ఏర్పాటు చేయడం జరిగిందని, కొత్తగా బుందేల్ ఖండ్ ప్రాంతంలో 3వ డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేసే ప్రతిపాదనేది లేదని కేంద్రం వద్ద లేదని కేంద్రం వెల్లడించింది.

# పార్టీ కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్

## – సోషల్ మీడియా సభ్యుడి కుటుంబానికి ఆర్థికచేయూతనిచ్చిన విజయ్ గాంధీ
## – మండల అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్ నేతృత్వంలో నేడు అందజేత



**కరకగూడెం, ఏప్రిల్ 4 (మనం న్యూస్) :** కరకగూడెం మండలం రేగుళ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కుటుంబసభ్యుడు–సోషల్ మీడియా ప్రతినిధి గోగు గురుమూర్తి గతవారం అనారోగ్యంతో పరమపదించిన సందర్భంగా రేపు వారి స్వగృహంలో దశదినకర్మల నేపథ్యంలో...వారికుటుంబ సభ్యులకు తోడ్పాటుగా–ఆత్మీయ భరోసాగా నిలుస్తూ 50 కేజీలు బియ్యం మరియు 3000.రూ ఆర్థికసహాయం అందించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులుమాజీ జడ్పీటీసీ సభ్యులు బట్టా విజయ్ గాంధీ.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్,చందా రత్తమ్మ,రామారావు,శ్రీను,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఎండి ఉమర్, షకీల్ లక్ష్మీనారాయణ వారియర్‌మీడియా ప్రతినిధి అచ్చా నవీన్ ప్రవీణ్, సాయి ముదిరాజ్, ముత్రం రాంబాబు, కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన హృదయానికి డాన్స్ దోహదపడుతుంది

## – విశ్వశాంతి నృత్యోత్సవంలో సత్తుపల్లి ఏసీపీ రామనుజం
## – విశ్వశాంతిలో అలరించిన నృత్యోత్సవం




**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 4 (మనం న్యూస్) :** డాన్స్ ఆనందాన్ని , ఉత్సాహాన్ని పెంచి డిప్రెషన్ తగ్గిస్తుంది. డాన్స్ వలన ఒత్తిడి నుంచి విముక్తి కలుగుతుంది. శరీర కదలికలు కారణంగా బరువు తగ్గి పనితీరు మెరుగుపడుతుంది .తద్వారా రోగ నిరోధక శక్తి మెరుగుపడుతుందని సత్తుపల్లి ఏసిపి రామానుజా అన్నారు . విశ్వశాంతి విద్యాలయంలో డాన్స్ లో శిక్షణ పొందిన 150 మంది విద్యార్థుల చేత మంగళవారం 'నృత్యోత్సవం ' జరిగింది. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి ఏసిపి రామానుజం ముఖ్యఅతిథిగా విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఏ సి పి మాట్లాడుతూ విశ్వశాంతి లో విద్యార్థులకు చదువుతోపాటు శారీరిక, మానసిక ఆరోగ్యాన్ని , ఆహ్లాదాన్ని కలిగించే కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. సత్తుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ.... మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడే వారికి డాన్స్ దోహదపడుతుందన్నారు. డాన్స్ నేర్చుకోవడం వల్ల ఆత్మ గౌరవం, క్రమశిక్షణ , మానవ సంబంధాలు , శ్వాస పనితీరు మెరుగుపడతాయన్నారు. విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సత్యనారాయణ, డాన్స్ మాస్టర్లు గణేష్ , మంజూష, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# గడపగడపకు కేసీఆర్ సంక్షేమం పథకాలు అందాలి

## – జడ్పీ చైర్మన్



**మధిర, ఏప్రిల్ 4 (మనం న్యూస్):**

భారత రాష్ట్ర సమితి అధినేత ఆదేశాల మేరకు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మధిర నియోజకవర్గంలో బుధవారం పల్లె పల్లెకు బిఆర్ఎస్, గడపగడపకు కేసిఆర్ సంక్షేమం కార్యక్రమంలో జడ్పీ చైర్మన్, పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు ఆత్కూరు సర్పంచ్ అబ్బూరి సంధ్యారాణి తో కలిసి పాల్గొన్నారు. గ్రామంలో విస్తృతంగా పాదయాత్రగా తిరుగుతూ ప్రజల ఇళ్లకు నేరుగా వెళ్లి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వం నుండి అందిస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అడిగి తెలుసుకున్నారు. అలానే వాటి అమలు తీరును వారికి వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రతి గడపకు కేసీఆర్ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు చేరుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# టెన్త్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### – పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ గౌతమ్



**ఖమ్మం, ఏప్రిల్ 4 (మనం బ్యూరో) :** పదో తరగతి పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ స్థానిక నిర్మల్ హృదయ్ హైస్కూల్, ఎన్.ఎస్.సి. కాలనీ ప్రభుత్వ హైస్కూల్ లలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేశారు. పరీక్షల నిర్వహణకు కల్పించిన మౌలిక వసతులు పరిశీలించారు. విద్యార్థులు పరీక్షా వ్రాయు విధానము, సరళిని పరిశీలించారు. పరీక్ష కు హాజరైన విద్యార్థుల వివరాలను చీఫ్ సూపరింటెండెంట్ లను అడిగి తెలుసుకున్నారు. మాస్ కాపీయింగ్ జరుగకుండా పర్యవేక్షించాలని ఇన్విజిలేటర్స్ ను ఆదేశించారు. పరీక్షా హాలులో నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, వెలుతురు ఉండాలని, త్రాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ఫోన్ అనుమతించరాదని, సమీపంలో ఎటువంటి జీరాక్స్ సెంటర్లు ఉండరాదని, 144 సెక్షన్ పటిష్టంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రంలోకి చీఫ్ సూపరింటెండెంట్ తో సహా ఎవ్వరికీ సెల్ ఫోన్ అనుమతి లేదని, ఇది ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. వైద్య శిబిరాన్ని పరిశీలించి, వేసవి దృష్ట్యా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. సిట్టింగ్ స్క్వాడ్ అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూడాలని అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య మహిళ ఇంటింటి సౌభాగ్యం కార్యక్రమం



**కల్లూరు, ఏప్రిల్ 4 (మనం న్యూస్):** చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా ఇంటింట సౌభాగ్యం కార్యక్రమంను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణి ఎం విద్య చందన, ఎంపీపీ బీరవెల్లి రఘు, జడ్పిటిసి కట్ట అజయ్ బాబు సంయుక్తంగా ప్రారంభించారు. ఆరోగ్య మహిళా ఇంటింటా సౌభాగ్యం కార్యక్రమంలో ఎనిమిది రకాల వైద్య సౌకర్యాల గురించి వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తూ మహిళలకు ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని పథకాన్ని అమలుపరుస్తుందని అన్నారు.ప్రతి మంగళవారం చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆరోగ్య మహిళా ఇంటింటా సౌభాగ్యం కార్యక్రమంలో భాగంగా 8 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు అందుబాటులో ఉన్నాయని అన్నారు.రొమ్ము క్యాన్సర్ దాని లక్షణాలు, పీసీఓడీ కుటుంబ నియంత్రణతో శ్రావణ సమస్యల నియంత్రణ, శరీర బరువు నిర్వహణ అధిక బరువు వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు, సూక్ష్మ పోషక లోపాలు సూక్ష్మ పోషక పోషకాహార లోపాల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, క్యాన్సర్ స్క్రీనింగ్, నోటి క్యాన్సర్ నివారణకు మార్గాలు,మూత్రనాళ ఇన్ఫెక్షన్లు, పెల్వికిన్ ఇన్ఫర్మేషన్ డిసీస్ లక్షణాలు,సుఖ వ్యాధులు,మోనోపాజ్ నిర్వాహణ మొదలగు సమస్యల గురించి వివరించడం జరిగింది. చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం వైద్య పరీక్షలకు రిఫరల్ కేసెస్ కు ప్రభుత్వం అవకాశం కల్పించిందని మండలంలోని ప్రజలు ఆధార్ కార్డుతో ప్రతి మంగళవారం వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు. మహిళలు, మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించి ఆరోగ్యంపై దృష్టి సారించాలని తెలియజేశారు. ఆరోగ్య మహిళ ఇంటింటి సౌభాగ్యం పేరుతో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య మహిళ పేద మహిళల ఆరోగ్య ప్రదాయినని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్ ,డాక్టర్ ఇస్రాత్ తబసుము, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకట రామారావు, సీసీ లు వెంకటేశ్వర్లు, వెంకయ్య, సిహెచ్ శ్యామలాదేవి, రాజ్యలక్ష్మి వెంకటరావమ్మ, రాధా రుక్మిణి, ఎస్తేరు, ఆనందకుమారి, గ్రామ సమైక్య సభ్యులు వైద్య సిబ్బంది గ్రామ దీపికలందరూ పాల్గొన్నారు.

## గిరిజన బిడ్డలకు అండగా పువ్వాడ అజయ్ అన్న



**ఖమ్మం, ఏప్రిల్ 4 (మనం న్యూస్) :** ఎన్ఎస్పి కార్యాలయం గిరిజన భవనం నందు జరిగిన గిరిజన సంఘాల సమన్వయ సమావేశానికి సేవలాల్ సేన ఖమ్మం నగర అధ్యక్షులు , బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సేల్ అధ్యక్షులు వాంకుడోత్ సురేష్ నాయక్ అధ్యక్షత వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సేవలాల్ సేన రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్ పాల్గొని మాట్లాడారు . జిల్లా కేంద్రంలో 33 తెగల గిరిజనుల కోసం నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర రవాణా శాఖ మంత్రి అజయ్ కుమార్ కృషితో గిరిజన భవనం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు . భవనం నిర్మాణం అయిన తర్వాత దాంట్లో వంటశాల , భోజన శాల , మూత్రశాల పార్కింగ్ తదితర పెండింగ్ పనులు కూడా పూర్తి చేసుకోవడం కోసం ఈనెల 3న రాష్ట్ర ప్రభుత్వం గౌరవనీయులు కేసీఆర్ ఒక కోటి రూపాయలను మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు . గిరిజనుల అభివృద్ధి పట్ల ప్రభుత్వం చూపిస్తున్న ప్రేమానురాగాలకు రుణపడి ఉంటామని తెలియజేస్తూ గిరిజన అభివృద్ధి శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ కు , ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ కు , ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ , ఐక్యవేదిక , గిరిజన సమైక్య , గిరిజన సంఘం , సేవలల్ సేన , ఆల్ ఇండియా బంజారా సంఘం నాయకులు , రవిచంద్ర చౌహన్ , బానోత్ రంజిత్ నాయక్ , మత్రు నాయక్ , అనిత భాయ్ , సీనియర్ బంజారా నాయకులు బానోత్ రాజు నాయక్ , మంగీలాల్ నాయక్ , బోడ వీరన్న , బోడ రమేష్ , భూక్య రామకృష్ణ , వకీల్ రాందాస్ , బానోత్ బస్కినాయక్ , సేవలాల్ సేన మహిళ అధ్యక్షురాలు బానోతు ప్రమీల భాయ్ , టి టి ఎఫ్ అధ్యక్షులు మంగిలాల్ నాయక్ , బాల్ నాయక్ , లాల్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు .

## ముత్తగూడెం ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్‌పై కేసు నమోదు

**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 4 (మనం న్యూస్) :** అక్రమంగా ఓ భూమిలోకి వెళ్లి తీగలు,ఫెన్సింగ్ రాళ్ళను ధ్వంసం చేసిన ఘటనపై ముత్తగూడెం ఉప సర్పంచ్ పొన్నం సంగయ్య, వార్డు మెంబర్ రేగల్ల రాములతో పాటు మరో ఇద్దరిపై ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్లో సోమవారం రాత్రి కేసు నమోదు అయింది .ఫిర్యాదు దారురాలు అంతటి ధనలక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం.. పసుపు కుంకుమల కింద ముత్తగూడెం రెవిన్యూ పరిధిలోగల ఎకరం ఏడున్నర గంటల తన తండ్రి ఆలూరు ముత్తయ్య నా పేరు పై రాసి ఇచ్చారన్నారు. కానీ తమ గ్రామానికి చెందిన పొన్నం సంగయ్య, రేగళ్ల రాములు, నీలం లింగయ్య, పోలూరు లక్ష్మయ్య దౌర్జన్యంగా భూమిలోకి ప్రవేశించి ఆక్రమించుకోవాలన్న దురుద్దేశంతో రూ.50 వేలు నష్టం కలిగించినట్టు తెలిపారు .ఈ విషయంపై పోలీసులను వివరణ కోరగా బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

# పోతురెడ్డి శ్రీనివాస్ రెడ్డిపై డీసీసి అద్యక్షులు పోడెం వీరయ్య చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### –జిల్లా కాంగ్రెస్ నాయకులు లక్కినేని సురేందర్ డాక్టర్ శంకర్ నాయక్
### – పార్టీ కార్యక్రమలపై అనాసక్తి కుల వివక్షత చూపుతున్నారని ఆరోపణ
### – పొదెం వీరయ్య ఒంటెద్దు పోకడలపైఈ నెల 9 న గాంధీ భవన్ లో నిరసన దీక్ష

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 4 (మనం ప్రతినిధి) :** సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోతురెడ్డి శ్రీనివాస్ రెడ్డి పై డిసీసి అద్యక్షులు పోడెం వీరయ్య చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా కాంగ్రెస్ నాయకులు లక్కినేని సురేందర్, డాక్టర్ శంకర్ నాయక్ లతో పాటు, మణుగూరు మండల అధ్యక్షులు గురజాల గోపి, ములకలపల్లి మండల అధ్యక్షులు పేటేటి నర్సింహరావులు పేర్కొన్నారు. జిల్లా జిల్లా కేంద్రం కొత్తగూడెంలో మంగళవారం జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల అధ్యక్షులు ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, లక్కినేని సురేందర్, డాక్టర్ శంకర్ నాయక్, మణుగూరు మండల అధ్యక్షులు గురజాల గోపి, ములకలపల్లి మండల అధ్యక్షులు పేటేటి నర్సింహరావులు తదితరులు మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షులు పోదెం వీరయ్య అనుసరిస్తున్న నిరంకుశ ధోరణి, ఒంటెద్దు పోకడ,శఏఐసిసి,పిసిసి ఆదేశాలను తుంగలో తొక్కుతూ చేస్తున్న దౌర్జన్యాలకు నిదర్శనంగా, గీతం నెల నెల 31నాడు పోతురెడ్డి శ్రీనివాస్ రెడ్డి నీ పినపాక లో జరుగుతున్న రాజకీయాల కోసం మాట్లాడాలిని, పొదెం వీరయ్య భద్రాచలం తన క్యాంపు కార్యాలయానికి పిలిపించి, 'నువ్వు నాతో నా వర్గంతో మాత్రమే ఉండాలి, వేరే వర్గం వారితో తీరుగొద్దు' అని హెచ్చరించారని, దానికి శ్రీనివాస్ రెడ్డి బదులిస్తూ, నాది ఏ వర్గం కాదు కేవలం కాంగ్రెస్ పార్టీ నా వర్గం అని వీరయ్య కి సమాధానం చెప్పారని, దానికి కోపోద్రిక్తుడైన పొదెం వీరయ్య శ్రీనివాసరెడ్డి పై దౌర్జన్యం చేసి కొట్టారని, ఆయన అనుచరులను పక్కన పెట్టుకొని తనపై దౌర్జన్యానికి పాల్పడ్డాడని, నాన్ ట్రైబల్ అనే నెపంతో అమ్మ, అక్క, చెల్లి అనే బేదం లేకుండా ఇష్టానుసారంగా బూతుపద జాలంతో తిట్టడం ఎంతవరకు సబబని, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని నాయకులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం శ్రీనివాస్ రెడ్డి అను నిత్యం కష్టపడి పని చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నాడని, పార్టీ ఆదేశానుసారం ప్రతి కార్యక్రమములో పాల్గొంటూ ముందుకు సాగుతున్నాడని, ఈ రకంగా పార్టీ కోసం కష్టపడి పని చేసే వారిపై దౌర్జన్యాలు, బూతు పురాణం కానుకగా ఇవ్వడం ఎంత వరకు కరెక్ట్ వీరయ్య అని ఏద్దేవ చేశారు,ఇట్టి విషయంలో జిల్లా లో పలు కాంగ్రెస్ నాయకులు భగ్గుమన్టున్నారు గతంలో ఇల్లందు మండల పార్టీ అధ్యక్షులు పోచం వెంకటేశ్వర్లు, ములకలపల్లి మండల అద్యక్షులు పెటేటి నర్సింహరావు,శమణుగూరు గురజాల గోపి, కరకగూడెం మండల అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్, అశ్వరావుపేట యంపిటిసి వేముల భారతిలపై వీరయ్య చేసిన అనుచిత వ్యాఖ్యలు అందరికీ తెలిసిందేనని, ఇకనైనా మారుతారని వేచి చూసినప్పటికీ ఫలితం లేకపోయిందని, ఇక ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ఈ నెల 9దవ తేదీ నాడు హైదరాబాద్ గాంధీభవన్ వద్ద 500 మంది తో నిరసన దీక్ష చేపట్టడం జరుగుతుందని, ఈ ఘటనలకు ముఖ్య కారణమైన వీరయ్య ని తక్షణం డిసిసి అధ్యక్ష పదవి నుండి తొలగించి సమర్దుడికి ఇస్తే 5 నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ బ్రతుకుతుందని, ఆవేదన వ్యక్తంచేశారు. భద్రాద్రి జిల్లా లో ఇప్పటి వరకు కూడా ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్టు ఏఐసిసి, పిసిసి డిసిసి వేసిన కమిటీలు రద్దు అయినవి కొత్తవి వేయండి అని చెప్పిన తన వర్గానికి కొమ్ముకాయడం తప్ప పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి గుర్తింపు లేదని, తామంతా పార్టీ కోసం కష్టపడి పని చేసి సేవ్ కాంగ్రెస్ నినాదాన్ని అమలు చేస్తుంటే, మరోవైపు వీరయ్య అధికార పార్టీ వారితో చేతులు కలుపుకుని 'సేల్' కాంగ్రెస్ గా మార్చుతున్నారని, జిల్లాలో ఏఐసిసి, పిసిసి పిలుపు మేరకు ఒక్క కార్యక్రమం కూడా నిర్వహించకుండా, నియోజకవర్గంలో పర్యటించకుండా, కాలయాపన చేస్తున్న వీరయ్య పై అధిష్టానం చర్యలు తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు లక్కీనేని సురేందర్,డాక్టర్ శంకర్ నాయక్, గురజాల గోపి,పెటేటీ నరసింహరావులు డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమములో కరకగూడెం జెడ్పీటీసీ కొమరం కాంతారావు,శసీనియర్ కాంగ్రెస్ నాయకులు బొలమురు రాజు, మండల కిసాన్ సెల్ అద్యక్షులు రవీందర్ రెడ్డి, పినపాక యూత్ అద్యక్షులు చంద వర ప్రసాద్, జిల్లా కార్మిక శాఖ మహిళ అధ్యక్షురాలు బోగినేని వరలక్ష్మి, యూత్ నాయకులు రహిం ఖాన్, కోటం రెడ్డి రాజశేఖర్ రెడ్డి, నాగరాజు, సంపత్, సురేష్, కట్టం సాయి, గాదే విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ గారూ... ఏజెన్సీ విద్యార్థులకు బస్ సౌకర్యం కల్పించరూ

**– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాష**

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 4 (మనం ప్రతినిధి) :** 10వ తరగతి పరీక్షలు రాస్తున్న ఏజెన్సీ విద్యార్థులకు వెంటనే బస్ సౌకర్యం కల్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా మంగళవారం నాడు ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ ను కోరారు, జిల్లాలోని పాల్వంచ మండల పరిధిలో పాండురంగాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 56 మంది విద్యార్థులు బూర్గంపాడు మండలం ఉప్పుసాక కేంద్రంలో 10వ తరగతి పరీక్షలు రాస్తున్నా రని బస్ సౌకర్యం లేని కారణంగా విద్యార్థిని, విద్యార్థులు కాలినడకన వెళ్తున్నారని, అదే విధంగా ఇదే మండలంలోని యనంబైలు పాఠశాలలో 18 మంది విద్యార్థులు 3 కిలో మీటర్ల దూరంగా గల కిన్నెరసాని ప్రభుత్వ పాఠశాల పరీక్ష కేంద్రానికి వెళ్ళి మండుటెండలో పరీక్షలు రాసి కాలినడకన వస్తున్నారని అన్నారు. గత కొన్నేళ్లుగా ఈ ప్రాంతంలో విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయడానికి బస్ సౌకర్యం లేక ఇబ్బందులకు గురౌతున్నారని జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే ఈ ప్రాంత విద్యార్థులకు ప్రతీయేటా పదవ తరగతి పరీక్షలు రాసే విధ్యార్ధులకు బస్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.



## తీర్థాల పాఠశాలకు క్రీడా సామాగ్రి పంపిణీ



**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 4 (మనం న్యూస్) :** ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు సర్పంచ్ తేజవతు బాలకృష్ణ విద్యా కమిటీ చైర్మన్ సతీష్ క్రీడా సామాగ్రిని మంగళవారం పంపిణీ చేశారు. విద్యార్థులకు విద్యతోపాటు ఆటల్లో కూడా నైపుణ్యం ఉండాలనే సంకల్పంతో వాలీబాల్, క్రికెట్ కిట్, క్యారం బోర్డ్ ,చెస్, ఆడపిల్లల కోసం రింగులు, తాళ్ళను అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తూ విద్యాప్రమాణాలను మెరుగుపరిచారన్నారు. విద్యార్థులను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ నాగేశ్వరరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంబేద్కర్, పూలే జయంతి ఉత్సవాల సన్నాహక సమావేశం

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 4 (మనం ప్రతినిధి) :** ఏప్రిల్ 11 మహాత్మ జ్యోతిబాపూలే ఏప్రిల్ 14 డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతులను పురస్కరించుకొని పూలే అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ తాండ్ర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం స్థానిక ఎస్సీ ఎస్టీ సింగరేణి ఆఫీస్ నందు జరిగింది ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ భారత దేశ తొలి సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిబాపూలే అని అలాగే భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్అంబేద్కర్ అని వారి జయంతులను ఘనంగా నిర్వహించాలని 14వ తారీకు సాయంత్రం లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డ్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు జరిగే శోభాయాత్రను ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రముఖ అంబేద్కర్ వాది డాక్టర్ మద్దెల శివకుమార్ దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుసపాటి శ్రీనివాస్ సింగరేణి ఎస్సీ ఎస్టీ ప్రధాన కార్యదర్శి ఆందోటి నాగేశ్వరరావు ఆప్ నాయకులు సతీష్ కాంగ్రెస్ నాయకులు పాల్ టి ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు గుండా రమేష్ బీసీ నాయకులు కురిమల శంకర్ గిరిజన నాయకులు



బిక్కులాల్ టీజీబీకేఎస్ నాయకులు మధుసూదన్ చిన్ని ఆటో యూనియన్ నాయకులు కనకం సూరిబాబు మాల మహానాడు నాయకులు కూరపాటి రవీందర్ పూల రవీందర్ సిఐటియు నాయకులు ములంగూరి శేఖర్ బెజ్జంకి సత్యనారాయణ కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఛలో కలెక్టరేట్ 8న ముట్టడి



**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 4 (మనం న్యూస్) :** మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పనుల గురించి సిపిఐ (ఎంఎల్) పార్టీ జిల్లా నాయకులు ఉమర్ అధ్యక్షతన చలో కలెక్టరేట్ 8న ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధి హామీ మెట్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వారికి కనీస వేతనం చట్టపరంగా 29,000 వేతనాన్ని చెల్లించాలని, ఉపాధి హామీ పని కూలీలు 200 దినాలకు పెంచాలని, మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని చట్టాన్ని చేయాలని, కూలీలకు రోజుకి 750 రూపాయలు వేతనాన్ని చెల్లించాలని, పలు డిమాండ్లతో కూడిన వినతులతో 8 తేదీన చలో కలెక్టరేట్ ముట్టడి కి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ఉపాధి హామీ కూలీలు,మేట్లను కోరారు.ఈ కార్యక్రమంలో తూమురి వీరారెడ్డి, బినిని కమల, నాగమణి, కోటమ్మ, వెంకటరమణ, సిరి,అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములు గిరిజనులకు దక్కేంతవరకు పోరాటం

**– జడ్పీటిసి వసంత**



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 4 (మనం ప్రతినిధి) :** వారసత్వంగా వచ్చిన భూములను ఆదివాసి గిరిజనులు ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్నాగా ని, ఫారెస్ట్ అధికారులు ద్వందనీతిని ప్రదర్శిస్తూ పేద ఆదివాసి గిరిజనుల సాగుభూములు బలవంతంగా గుంజుకొని 50 కుటుంబాల పేద ఆదివాసి గిరిజనులకు అన్యాయం చేస్తున్నారు. గిరిజన భూములను తక్షణమే గిరిజనులకు ఇవ్వాలని కోరుతూ స్థానిక ఆర్డిఓ కి లక్ష్మీదేవిపల్లి జడ్పీటిసి మేరెడ్డి వసంత వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ, పేద గిరిజన భూములను ఫారెస్ట్ అధికారులు అనేక రకాల ఇబ్బందులకు గురి చేసే విధంగా పనిచేస్తున్నారు. ఇటీవల కాలంలో ఫారెస్ట్ రెవిన్యూ అధికారుల చేత లక్ష్మీదేవి పల్లి మండలం కూనవరం గ్రామంలోని ఆదివాసులు సాగు చేసుకుంటున్న భూములను జాయింట్ సర్వే నిర్వహించారు. ఫారెస్ట్ రెవిన్యూ అధికారులచే సర్వే చేసి 250 ఎకరాలు ఆదివాసి గిరిజనులు సాగు చేసుకుంటున్న భూమి ఉన్నట్టుగా తేల్చారు. మరో రెండు వందల యాభై ఎకరాలు అంబసత్ర భూమిగా గుర్తించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్కు, సంబంధిత అధికారులకు పలువార్లు విన్నపం చేయడం జరిగింది. స్పెషల్ అధికారుల చేత సర్వేలు చేయించి గిరిజన భూములుగా తేల్చి చెప్పినప్పటికీ, ఫారెస్ట్ అధికారులు గిరిజనులను ఇబ్బందులకు గురి చేస్తూ సాగు చేసుకోకుండా అడ్డుపడుతున్నారు. ఇటీవల కాలంలో ఫారెస్ట్ సేత్వార్ పానీ ప్రకారం సర్వేనెంబర్ 13 లో 4546 .17 ఎకరాలు ఉన్నట్లు ఫారెస్ట్ అధికారులు సర్వేలో తేలింది. ఈ భూమిని గెజిట్ ఒకటి ప్రకారం ఫారెస్ట్ వారికి 4064. 17 ఎకరాలు గెజిట్ చేయడం జరిగింది. మిగిలిన 500 ఎకరాల్లో 250 ఎకరాలు అంబ సత్రం భూమి గాను, 250ఎకరాలు అక్కడి గిరిజనులు సాగు చేసుకుంటున్న భూమిగాను. పలుదపఫాలు జరిగిన సర్వేలో గుర్తించడం జరిగింది. అయినప్పటికీ ఫారెస్ట్ అధికారులు గిరిజన భూములు గిరిజనులకు ఇవ్వకుండా కేసులు పెడుతూ మానసికంగా హింసిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్న భూములను బలవంతంగా గుంజుకొని సాగు చేసుకోకుండా అడ్డుకుంటున్నారు. ఫారెస్ట్ అధికారుల . ఆదివాసి గిరిజనులపై చూపుతున్న ద్వంధ విధానాన్ని సంబంధిత అధికారులకు విన్నవించి, ఫారెస్ట్ రెవిన్యూ అధికారుల చేత సర్వేలు చేయించి ఫారెస్ట్ భూములను ఫారెస్ట్ వారికి హద్దులు చూపించినప్పటికీ, సాగు భూములను సైతం ఫారెస్ట్ అధికారులు గుంజుకునేందుకు శతవిధాల ప్రయత్నం చేస్తున్నారు. భూమిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న ఆదివాసి పేద గిరిజనులు భూమి కోల్పోవటంతో నిరాశ్రయులై అర్థాకలితో అలమటిస్తున్న పరిస్థితి నేడు కూనారం గ్రామంలో కనిపిస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని తక్షణమే ఆదివాసి గిరిజనులు సాగు చేసుకుంటున్న 250 ఎకరాలు 50 కుటుంబాల గిరిజనులకు తక్షణమే చెందే విధంగా చర్యలు తీసుకొని గిరిజనుల భూములను గిరిజనులకు అప్పజెప్పాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని జెడ్పీటిసి వసంత హెచ్చరించారు. ఆర్టీవో కి వినతిపత్రం ఇచ్చిన వారిలో ఎంపీటీసీ ముక్కేర శిరీష, అశోక్ నగర్ సర్పంచ్ ఈసం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న అధికార బీఆర్ఎస్ పార్టీ

**– తక్షణమే విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి – బీజేపీ డిమాండ్**




**మధిర, ఏప్రిల్ 4 (మనం న్యూస్ ):** తెలంగాణ లో బిఆర్ యస్ ప్రభుత్వం వచిన్నప్పటి నుండి అన్ని రంగాలను బ్రస్టు పట్టిస్తు,తెలంగాణ సమాజాన్ని వంచిస్తూ అధికార దాహం తప్ప తెలంగాణ ఏమైతే మాకేంటి అన్న తిరుగా ఉంది. ముఖ్యమంత్రి ఆయన తనయుడు కేటీఆర్ తీరు తెలంగాణ లో నిరుద్యోగుల జీవితలతో చాలగటం ఆడుతూ టిఎస్పిఎస్సి పేపర్ లికేజీ,ఘటన మరువక ముందే వరుసగా పదవ తరగతి పేపర్లు లికేజీ చేస్తూ విద్యార్థుల జీవితలు నాశనం నాశనం అవుతున్న కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడకపోవటం అనుమానాలకు తావునిస్తుందని ఇప్పటికైనా ముఖ్యమంత్రి స్పందించి పేపర్ లికేజీ కారకులపై కఠిన చెర్యలు తీసుకోవలన్నీ,తక్షణమే విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలన్నీ బీజేపీ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు నియోజకవర్గ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు అన్నారు.ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా కార్యదర్శి, చిలువేరు సాంబశివరావు, పట్టణ అధ్యక్షులు, పాపట్ల రమేష్, యువమోర్చ అధ్యక్షులు, కుక్కల రాము, పాల్గొన్నారు.

# వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే హరిప్రియ

## – వరి, మొక్కజొన్న, టమాటా, మామిడి రైతులను ఆదుకోవాలి : కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే

**ఇల్లందు, ఏప్రిల్ 4 (మనం న్యూస్)** : ఇల్లందు మండల పరిధిలోని పలు గ్రామాలలో కురిసిన వడగండ్ల వాళ్లకు దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, నియోజకవర్గ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ . ఇల్లందు మండల పరిధిలోని మాణిక్యారం. కొమరారం. మసివాగు. తోంట బాలు తండా. బోయి తండా. గ్రామాలలో మొక్కజొన్న వరి టమాట పంటలు ఇటీవల కురిసిన భారీ వడగండ్ల వానకు నష్టపోయిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ ప్రతి ఎకరాకు పదివేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తారని సీఎం కేసీఆర్ ప్రకటన చేశారని. మొక్కజొన్న, వరి,టమాట పంటలతో పాటు మామిడి పంటలకు కూడా పరిహారం అందేలా చూడాలని మామిడి సాగు రైతులు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురుశెట్టి నీ, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ కోరారు...ఈ కార్యక్రమంలో. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల.రాజేందర్, జిల్లా రైతు సమన్వయ సభ్యులు పులిగండ్ల మాధవరావు, ఇల్లందు మండల జెడ్పిటిసి ఉమ దేవి, ఇల్లందు తాసిల్దార్ కృష్ణవేణి,ఎంపీడీవో అప్పారావు, ఏవో సతీష్ , ఏ డి ఏ. వాసవి రాణి , డిసిసిబి డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, వైస్ ఎంపీపీ ప్రమోద్, లస్కర్ పిఎసిఎస్ డైరెక్టర్ వీణ బోయిన రాము, ముత్తారం కట్ట, సర్పంచ్ మంకిడి కృష్ణ, ఈసం రాజేశ్వరరావు రామటంకి రమేష్ ,రామటంకి ,కవిత,రైతులు పాల్గొన్నారు.



# వీవోఏల సమస్యలు పరిష్కరించేంతవరకు ఆన్లైన్ పనులు బంద్

## – తమ డిమాండ్లను పరిశీలించాలని ఏపిఎమ్ కు వినతి

**అశ్వారావుపేట, ఏప్రిల్ 4 (మనం న్యూస్)** : వీవోఏల సమస్యలు పరిష్కరించేంతవరకు ఆన్లైన్ పనులు నిలిపి వేయనున్నట్లు, ఏప్రియల్ 16వ తారీకు వరకు చేయామని అశ్వారావుపేట మండలం లో విఒఎల సంఘం మండల అధ్యక్షులు షాహినా, జయలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రగతి మండల సమైక్య ( స్త్రీ శక్తి భవన ) కార్యాలయంలో విఓఏలు లు అందరూ కలిసి స్థానిక ఏపీఎం నాగేశ్వరావు కు మరియు బ్యాంక్ మేనేజర్ లకు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా విఒఎల సంఘం మండల అధ్యక్షులు షాహినా, జయలక్ష్మి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (ఎస్ఆర్పి)లో గ్రామ స్థాయిలో 17,606 మంది విఓఏలు (గ్రామ సంఘాల సహాయకులు) పని చేస్తున్నారని, 19 సంవత్సరాల నుండి గ్రామాలలో మహిళల అభ్యున్నతికి మహిళ స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేస్తూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి వారికి అవగాహన కల్పిస్తూ చిన్న, చిన్న వ్యాపారాలు చేసుకునేలా ప్రోత్సహించి వారికి రుణాలు ఇప్పించి తిరిగి సక్రమంగా లోన్స్ చెల్లించే విధంగా ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. డ్వాక్రా మహిళా సంఘాలు నిర్వహిస్తున్న లావాదేవీలన్నీ పుస్తక నిర్వహణ చేస్తూ ఎన్నైచి ఆన్ లైన్ మీటింగ్ పెట్టి అన్ని సంఘాలు ఆన్లైన్లో ఎంట్రీ చేస్తున్నారని తెలిపారు. వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని, లేని యెడల ఆన్లైన్ సేవలు మొత్తం ఏప్రిల్ 16వ తారీకు వరకు బందు చేస్తున్నాము అని, ఏప్రిల్ నుండి 17 నిరవధిక సమ్మెకు వెళ్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో.. విఓఏ లు రేవతి, మామిడి వెంకటమహాలక్ష్మి, కృష్ణ కుమారి, బాగ్యలత, శివకుమారి, బేబీ, బుజ్జి, సువార్త, సుజాత, రేఖా, తిరుపతమ్మ, పసుపులేటి సుజాత, వెంకటలక్ష్మి, దేవి, పద్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# రైతు (ప్రజా) సమస్యలపై కలెక్టర్‌కు న్యూడెమోక్రసీల వినతి

**ఇల్లందు, ఏప్రిల్ 4 (మనం న్యూస్)** : ఇల్లందు మండల సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. అనంతరం విలేకరులతో న్యూ డెమోక్రసీ నాయకులు మాట్లాడుతూ ఇల్లందు మండలంలోని పంట నష్టం. కంటి వెలుగు. కార్యక్రమాలను సందర్శించుటకు ఇల్లందు మండల గ్రామీణ ప్రాంతాల కు విచ్చేసిన సందర్భంగా సిపిఐ ఎంఎల్ ఇల్లందు మండల నాయకులు , బోయి తండా సర్పంచ్ బానోత్ సంతు, మూడు మాలు, జోగా క్రిష్ణ, కొమరారం మండల సాధన కమిటీ కన్వీనర్ మోతిలాల్, పి వై ఎల్ నాయకులు బుర్రి ప్రవీన్ హాజరై జిల్లా కలెక్టర్ అనుదీప్ కి వివిధ ప్రజా సమస్య లపై వినతిపత్రం అందించారు. కొమరారం కేంద్రంగా నూతన మండలం గా ఏర్పాటు, ఇల్లందు రెవిన్యూడివిజనా ప్రకటించాలని. కొమరారం గ్రామంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు మాణిక్యం రోడ్డు నుండి బోయ తండా వరకు రోడ్డుని మరమత్ చేయాలని.సర్వే తండా నుండి పోచారం వరకు ఫారెస్ట్ వలన ఆగిన రోడ్డు పనుల ను ప్రారంభించాలని,. కొమరారం గ్రామంలో ఆగి ఉన్న సైడ్ డ్రైవ్ ని పూర్తి చేయాలని కొమరారం గ్రామంలో గొల్ల బజార్ లో ఉన్న శిధిల వ్యవస్థలో ఉన్న కల్వర్టును నిర్మాణం చేయాలని .అమర్సింగ్ తండా నుండి పాంద్రీ మంగ్య తండా కి రోడ్డు సౌకర్యం కల్పించాలనిపోడు భూమికి పట్టాలు తొందరగా మంజూరు చేయాలనీ కొమరారం లో బస్సు ప్రయాణికులకు ఒక మినీ బస్టాండ్ ని ఏర్పాటు చేయాలని. వర్షంతో నష్టపోయిన అన్ని రకాల పంటలకు సంపూర్ణంగా సర్వే నిర్వహించిన నష్టపరిహారం అందించాలని. మిషన్ భగీరద నీరు ని అన్ని గిరిజన ఆదివాసి లంబాడా తాండలకు అందించాలని కోరుతూ వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ పార్టీ మండల నాయకులు మాలు, జోగా క్రిష్ణ,కొమరారం మండల సాధన కమిటీ కన్వీనర్ మోతిలాల్, ప్రవీణ్, నరసయ్య, భద్రయ్య, వార్డ్ సభ్యులు పాపన్న, ధర్మయ్య, బిచ్చు, దేవా తదితరులు పాల్గొన్నారు.



# టేకు దిమ్మెలు స్వాధీనం

**కల్లూరు, ఏప్రిల్ 4 (మనం న్యూస్ )**: మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామపంచాయతీలో అక్రమంగా వరిగడ్డి వాము క్రింద దాచిన టేకు దిమ్మలను విశ్వాసనీయ సమాచారం మేరకు ఫారెస్ట్ అధికారిణి నాగమణి స్వాధీన పరుచుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ లక్ష్మీపురం గ్రామపంచాయతీకి చెందిన ఒక ప్రముఖ వ్యక్తి తన వరిగడ్డి వాము క్రింద మూడు అడుగుల లోతులో దాచిన ఆరు టేకు దిమ్మలను దాచినట్లు విశ్వాసనీయ సమాచారం మేరకు సిబ్బందితోపాటు ఆకస్మిక దాడి చేసి స్వాధీన పరుచుకున్నామని అన్నారు. సుమారు 40 వేల రూపాయలు విలువ ఉంటుందని తెలిపారు. గతంలో లక్ష్మీపురం గ్రామపంచాయతీలోని అనేకమార్లు చాలామంది అడివిలోని టేకు దిమ్మలను అక్రమంగా తరలించే ప్రయత్నాలు చేసినప్పటికిని వాటిని అడ్డుకొని చాలావరకు నియంత్రించగలిగామని, ఈ మధ్యకాలంలో చాలామంది భూమిలో దాచి పాతకర్రగా చూపించి వాటిని అమ్మకాలకు ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. అధికారులను మభ్యపెట్టి అక్రమ వ్యాపారాలకు తెరలేపితే సహించేది లేదని దురాహంకారాలకు, దొంగతనాలకు పాల్పడినట్లయితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలి

**సత్తుపల్లి, ఏప్రిల్ 4 (మనం న్యూస్)** : జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో రెండో రోజు జంతర్మంతర్ వద్ద మహా ధర్నా కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా ప్రతినిధిగా జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించారు, నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ, బీసీ కులాల డిమాండ్స్ పరిష్కారం కోసం ఆర్ కృష్ణయ్య , అలుపెరగని పోరాటం చేస్తున్నారని ఆయన అన్నారు. వెంటనే పార్లమెంట్లో బీసీ బిల్లును పెట్టి చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని బీసీ ఉద్యోగుల ప్రమోషన్లో రిజర్వేషన్లు అమలు చేయాలని, క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తివేయాలని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, త్వరలో చేపట్టబోయే జన గణంలో కులగలను చేపట్టాలని బీసీ లకు సంబంధించినటువంటి అనేకమైన సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, ఢిల్లీ ఇంచార్జ్ కర్రీ వేణుమాధవ్, యువజన విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నీలం వెంకటేష్ ,బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్, తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజేందర్, ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు అనంతయ్య, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లపల్లి అంజి ,విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు భూపేష్ సాగర్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాచారి, జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు..



# కాంగ్రెస్ పార్టీలో చేరిన రాజీవ్ కాలనీ వాసులు

**సత్తుపల్లి, ఏప్రిల్ 4 (మనం న్యూస్)** : సత్తుపల్లి 7 వ వార్డు రాజీవ్ కాలనీలో పలు కుటుంబాలకు చెందిన వ్యక్తులు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. మానవతారాయ్ చేతుల తో కాంగ్రెస్ కండువా కప్పుకున్న వారిలో ఆళ్ళ పద్మ,ఆళ్ళ భద్రం దంపతులు,ఈదర వాసు , కొలపనేని స్వప్న,రాజ్యలక్ష్మి,శంకర్ సింగ్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు.సందర్భంగా మానవతారాయ్ మాట్లాడుతూ, రాజీవ్ కాలనీ డ్రైనేజీ సమస్య,నీటి సమస్య పరిష్కరించడానికి ఎమ్మెల్యే సండ్ర పై పోరాడుతానన్నారు,ఎమ్మెల్యే సండ్ర పరిష్కరించకుంటే రానున్న కాంగ్రెస్ ప్రభుత్వం లో పరిష్కరిస్తామన్నారు,. ఈ కార్యక్రమం లో ఐ.ఎన్.టి.యు.సి సెంట్రల్ కౌన్సిల్ సెక్రెటరీ రావి నాగేశ్వరరావు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామిశెట్టి సుబ్బారావు, సత్తుపల్లి మాజీ ఎంపిటీసి ఐ.కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంభంపాటి కాంతారావు,బచ్చు వెంకటేశ్వరరావు, పసల ఏడుకొండలు,మోరుబోయిన ప్రసాద్ యాదవ్,ముద్దు తదితరులు పాల్గొన్నారు.



# దుమ్ముగూడెం తహసిల్దార్ సస్పెన్షన్

## – ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 4 (మనం ప్రతినిధి)** : విధుల పట్ల నిర్లక్ష్యం, నిర్లిప్తత, భూమి బదలాయింపు ఉల్లంఘిస్తూ గిరిజనేతరులకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేసిన అంశంపై దుమ్ముగూడెం తహశీల్దార్ కె.చంద్ర శేఖర్ రావును విధుల నుండి జిల్లా కలెక్టర్ అనుదీప్ సస్పెండ్ చేశారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న చంద్ర శేఖర్ రావును సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. దుమ్ముగూడెం మండలంలో 18 మంది గిరిజనేతరులకు జారీ చేయడంతో గతంలో ఇతనిపై ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఫిర్యాదులు చేయడం జరిగిందని చెప్పారు. ఏజన్సీ లో అమలులో ఉన్న చట్టాలను కాలరాసి తన ఇష్టానుసారంగా గిరిజనేతరులకు పట్టాలు జారీ చేసినందున ఈ చర్యలు చేపట్టారు. ఎజన్సీ చట్టాలను ఉల్లంఘించి గిరిజనేతరులకు పట్టాలు జారీ చేసి, తిరిగి ధరణిలో అర్హులైన వారికి పట్టాలు జారీ చేయుటకు పునరుద్ధరణ చేయాలని సిఫారసు చేయడం జరిగిందని చెప్పారు. పట్టాదారు పాసు పుస్తకాలు జారీ లో జరిగిన అవకతవకలపై తహశీల్దార్ కె చంద్ర శేఖర్ రావుపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవచ్చునని ప్రాధమికంగా నిర్ధారణ చేశారు. సర్వీస్ రూల్స్ 8 లోని ఉప నిబంధన (1)(ఏ) ద్వారా అధికారాలను అమలు చేయడంలో టి.ఎస్.సి.ఎస్ ( సిసిఏ) రూల్స్ 1991 ఉత్తర్వులు ప్రకారం అతనిని సస్పెండ్ చేశారు. సస్పెండ్ చేసిన చంద్ర శేఖర్ రావును భద్రాచలం భద్రాచలం ఆర్డిఓ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని, సస్పెన్షన్ అమలులో ఉన్న కాలంలో అనుమతి లేకుండా కార్యస్థానం విడిచి వెళ్లుటకు అనుమతి లేదని కలెక్టర్ ఆదేశించారు.

# నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**ఆళ్లపల్లి, ఏప్రిల్ 4 (మనం న్యూస్)** : ఇల్లందు నుండి మమకన్ను సబ్ స్టేషన్ వరకు 33 కెవి లైన్ మనమతులు ఉన్నందున నేడు 05 నాలుగో నెల 2023 ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2. 30 గంటల వరకు గుండాల, ఆళ్లపల్లి మండలంలో విద్యుత్ సరఫరా నిరుపివేయబడుననీ, కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించగలరనీ విద్యుత్ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు..



# టిడిపి ఇంటింటి ప్రచారం, పార్టీ బలోపేతం కోసం కృషి

## – టిడిపి అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ కట్రం స్వామి దొర

**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 4 (మనం న్యూస్)** : మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామ పంచాయతీలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పానుగంటి రామారావు అధ్యక్షతన అశ్వారావుపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కట్రం స్వామి దొర ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ప్రజల్లోకి తీసుకెళ్లడం, పార్టీ కార్యకర్తలకు బీమా, సభ్యత్వ నమోదు చేయడం,పార్టీ బలోపేతం కోసం కృషి చేయడం జరుగుతుందని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వస్తే నీళ్లు, నిధులు,నియామకాలు, ఎక్కడ కనపడట్లేదని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన కానుండి నిరుద్యోగం పెరిగిపోయిందని, రైతుల విషయంలో ధరణి పోర్టల్, పోడు భూములు, నిరుపేదలుకు డబుల్ బెడ్ రూమ్ అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు లాలా ప్రసాద్ అశ్వారావుపేట గ్రామ శాఖ అధ్యక్షుడు నార్లపాటి శ్రీనివాసరావు, అశ్వారావుపేట మండల ప్రధాన కార్యదర్శి అంకుల్ వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ పద్మ ముత్యాలు, కార్యకర్తలు మిరియాల కృష్ణ, వారాధి సత్యనారాయణ, నాలా మధు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో యువకుల వీరంగం

## --పలువురిపై కేసు నమోదు

**కారేపల్లి, ఎప్రిల్4 (మనం న్యూస్)** : వాహనాలు తనిఖీ చేస్తుండగా మద్యము మత్తులో పోలిస్ కానిస్టేబుల్ పై దుర్భాషలాడి దౌర్జన్యం చేసిన నలుగురి పై కేసు నమోదు చేసినట్లు కారేపల్లి ఎస్ ఐ పి రామరావు తెలిపారు. మంగళవారం సాయంత్రం అంబేడ్కర్ సెంటర్ వద్ద వాహనాల తనిఖీ చేస్తూండగా గిద్దెవారిగూడెం కు ఈసం కిశోర్ ,కల్తీ వినోద్ ,వజ్జా అప్పారావు ,పాయం వెంకటేశ్వర్లు అతిగా మద్యం సేవించి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షకు సహకరించకుండా నడిరోడ్డుపై వీరంగం చెయడమే కాకుండ ఆపేందుకు ప్రయత్నించిన విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబల్ సీతారాములు పై దౌర్జన్యం చెసినట్లు ,పిర్యదు చెయ్యగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు .కాగా వీరి కి మద్యము పరీక్షలు నిర్వహించగ అధిక మోతాదులో మద్యము సేవించినట్లు రిపోర్టు వచ్చిందన్నారు.

# జమలాపురంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

**ఎర్రుపాలెం, ఏప్రిల్ 4 (మనం న్యూస్)**: ఖమ్మం పార్లమెంటు పరిధిలోని మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం మంగళవారం మండల కోఆర్డినేటర్ దోమందుల సామేలు ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా ఖమ్మం పార్లమెంట్ అబ్జర్వర్ కూరపాటి వెంకటేశ్వర్లు మధిర నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీ వాసిరెడ్డి రామనాథం హాజరు కాగా ఘనంగా ప్రారంభించారు. ముందుగా జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని కూరపాటి వెంకటేశ్వర్లు డాక్టర్ రామనాథం గుత్తా సీతయ్య నాయకులు దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి కార్యకర్తలు నాయకులతో కలిసి పూలమాలయసి ఘన నివాళులు అర్పించారు. గ్రామంలోని ఇంటింటికి తిరిగి 1983లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం స్వర్గీయ నందమూరి తారకరామారావు ఆధ్వర్యంలోనే పేద బడుగు బలహీన వర్గాలకు అందించే సంక్షేమ ఫలాలను గురించి వివరించారు తెలుగుదేశం పార్టీ ఏర్పడిన తర్వాతనే నిజమైన స్వాతంత్రం వచ్చిందని తద్వారానే తెలుగు ప్రజలందరూ చైతన్యవంతం అయ్యారని తెలిపారు. అనంతరం ప్రస్తుత జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయకత్వంలో ఉమ్మడి రాష్ట్రంలోని అభివృద్ధి పలాలు అందించిన పార్టీ తెలుగుదేశం ప్రభుత్వం అన్నారు.రాబోయే రోజుల్లో మధిర నియోజకవర్గంలో



తెలుగుదేశం పార్టీని గెలిపించే దిశగా గ్రామాల్లో కార్యకర్తలు నాయకులు అందరూ పని చేయాలని ముఖ్య అతిథులు కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా మాజీ అధ్యక్షురాలు వాసిరెడ్డి శివకుమారి, జిల్లా నాయకులు గుత్తా సీతయ్య ,మధిర టౌన్ కోఆర్డినేటర్ మల్లాది హనుమంతరావు, గురజాల సత్యనారాయణ, గూడూరు వెంకటేశ్వర్ రెడ్డి, జమలాపురం గ్రామ ఉపసర్పంచ్ ఉయ్యూరు మల్లిక,నన్నపనేని రామారావు,వేముల వెంకటేశ్వరరావు, వీరమాచినేని నాని వెంకటకృష్ణారావు,దేవ బత్తిని శేషగిరి,రూపవత నందియా, మోహన్ రావు, డి సుధాకర్, పి రాజా తదితర కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాలు సాధించే వరకు ఉద్యమాలు ఉధృతం

## – సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు భారతి

## – సత్తుపల్లి తహశీల్దార్ కార్యాలయం ముట్టడి

**సత్తుపల్లి, ఏప్రిల్ 4 (మనం న్యూస్)** : ఇండ్లు లేని పేద ప్రజలకు ప్రభుత్వం ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇప్పించే వరకు సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి ప్రభుత్వాన్ని హెచ్చరించారు, మంగళవారం సిపిఐ(ఎం) మండల కార్యదర్శి జాజిరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సత్తుపల్లి తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు, తెలంగాణ రాకముందు నుంచి అప్పటి ప్రభుత్వ కాలం నుంచి ఇప్పటివరకు ఇండ్లు లేని పేదలు అధికారులతో విన్నవించుకుంటున్న వస్తూనే ఉన్నారు, ఇప్పటివరకు పేదలందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వని పరిస్థితి ఉందన్నారు, తెలంగాణ వచ్చాక టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేళ్లు కావస్తున్న ఇప్పటివరకు పేదల ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆలోచన ఉంటే ఇచ్చేందుకు ప్రభుత్వ స్థలాలు ప్రతి గ్రామంలో ఉన్నాయన్నారు, ఉదాహరణకు సత్తుపల్లి మండల పరిధిలోని తుంబూరు, గంగారం, గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలు ఎకరాల కోద్దీ ఉన్నాయన్నారు, అయినా అధికారులు స్పందించి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు, లేకుంటే సిపిఐ (ఎం) ఆధ్వర్యంలో ప్రభుత్వ స్థలాలు గుర్తించి ఆక్రమిస్తారని హెచ్చరించారు, పార్టీ మండల కార్యదర్శి జాజిరి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, సుమారుగా




47ల క్రితం నుంచి కాంగ్రెస్, తెలుగుదేశం , హయంలో పేదలకు కట్టించిన ఇల్లు శిథిలా వ్యవస్థలో నివాసయోగ్యంగా లేకకుండా పోయాయి అన్నారు, అనంతరం తాసిల్దార్ శ్రీనివాసరావు వినతిపత్రం అందించారు, ఈ కార్యక్రమానికి ముందు సుమారు 250 మందితో భారీ ప్రదర్శనగా తాసిల్దార్ కార్యాలయం చేరుకున్నారు, ఈ కార్యక్రమంలో లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన ఈ ముట్టడి కార్యక్రమంలో చీపులపాటి కుమారస్వామి, ముత్తిని శ్రీను ,బొచ్చెర్ల రవి, విష్ణు వాసు, కంభంపాటి రామకృష్ణ, నరేష్, సాంబయ్య ,శ్రీకాంత్, ఏసు మణి, సుమారు 250 మంది పాల్గొన్నారు....

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌తో నిరుపేదింట్లో కళ్యాణ కాంతులు

## – ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ

**ఇల్లందు, ఏప్రిల్ 4 (మనం న్యూస్)** : ఇల్లందు ఎంపీడీవో కార్యాలయం లో మంగళవారం కళ్యాణ లక్ష్మి. షాదీ ముబారక్. చెక్కులన ఎమ్మెల్యే బానోతు హరిప్రియ నాయక్ పంపిణీ చేశారు.ఇల్లందులోని ఎంపీడీవో కార్యాలయం నందు ఇల్లందు పట్టణం లో.15, ఇల్లందు రూరల్ 54 మొత్తం 69 కల్యాణ లక్ష్మీ షాద్ ముబారక్ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు....ఈ సందర్భంగా ఎమ్మెల్యే బానోతు హరిప్రియ మాట్లాడుతూ.. నిరుపేదింట్లో ఆడపడుచులు ఘనంగా పెళ్లి జరుపుకోవాలని ఉద్దేశంతో సీఎం కేసీఆర్. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్. లాంటి పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. 50వేల రూపాయలు ఉన్న కళ్యాణ లక్ష్మి నేడు అంచెలంచెలుగా పథకంలోని డబ్బులు రెట్టింపు చేస్తూ నేడు రూ.100116/- రూపాయలను తెలంగాణ లబ్ధిదాలకు అందజేయడం గొప్ప విషయమన్నారు. నిరుపేద కుటుంబంలో కళ్యాణ్ లక్ష్మి ..కళ్యాణ కాంతులు నిండాయన్నారు....ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, జడ్పిటిసి ఉమాదేవి, వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్ కుమార్,జిల్లా



రైతుబంధు సలహాదారులు పులి గండ్ల మాధవరావు, ఆత్మ కమిటీ చైర్మన్ బావ్ సింగ్, డిసిసిబి డైరెక్టర్ కోటేశ్వరరావు,ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యలమద్ది రవి, టౌన్ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, ప్రధాన కార్యదర్శి కొక్కు సరిత, కౌన్సిలర్లు, సర్పంచులు ఎంపీటీసీలు,ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# పేద మద్యతరగతి కుటుంబాల పెద్దన్న సీఎం కేసీఆర్

## – ఎమ్మెల్యే హరిప్రియ



**గార్ల, ఏప్రిల్ 4 (మనం న్యూస్) :** నిరుపేద మద్యతరగతి కుటుంబాల ఆడపిల్లల పెళ్ళిళ్ళకు కళ్యాణ లక్ష్మి షాదీముబారక్ పథకం ద్వారా లక్షా నూటపదహర్ల రూపాయలు అందిస్తు వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి కెసిఆర్ పెద్దన్నలా మేనమామలా మారారని ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ అన్నారు.మంగళవారంనాడు స్థానిక రైతు వేదికలో తహశీల్దారు అధ్యక్షతన నిర్వహించిన 60 కళ్యాణ లక్ష్మీ ఒక షాదీముబారక్ చెక్కుల పంపిణీ,మూడు ఇల్ల క్రమబద్దీకరణ పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే హరిప్రియా ముఖ్య అతిధిగా పాల్గొని ఎమ్మెల్యే చేతులమీదుగా లబ్దిదారులకు చెక్కలను, పట్టాలను అందించారు.అనంతరం ఎమ్మెల్యే హరిప్రియా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడపిల్లకు పెద్దన్నలా మేనమామ లాగా కళ్యాణ లక్ష్మి షాది--ముబారక్ ద్వారా లక్ష నుటపదహరు రూపాయలు అందజేయడం జరుగుతుందనీ పెళ్లికి వచ్చిన సొంత బంధువైన 5వేలు ఇస్తారో లేదో కానీ ప్రతీ ఆడపిల్ల పెళ్లికి లక్ష నూటపదహర్ల రూపాయలు ఇవ్వడం అభినందనీయమనీ ఏ రాష్ట్రంలో కూడా ఇటువంటి పథకం లేదని కనీసం బిఆర్ఎస్ ఎన్నికల హమీలలో కూడా ఈ సంక్షేమ పథకం లేకపోయిన పేద మద్యతరగతి ప్రజలు ఆర్థిక స్థితిగతులు బాగాలేక తల్లిదండ్రులు తమ ఆడ పిల్ల పెళ్ళి చేయలేక ఇబ్బందులు పడుతున్నారని గమనించి ముఖ్యమంత్రి కెసిఆర్ కళ్యాణ లక్ష్మి షాదీముబారక్ వంటి బృహత్తర సంక్షేమ పథకం ప్రవేశ పెట్టారని ఎమ్మెల్యే కొనియాడారు. సకల జనుల సమ్మె ద్వారా సాధించుకున్న తెలంగాణలో బిజేపి అరాచకాలు చేస్తోందని గ్యాస్ సిలిండర్ ధరను 400 నుంచీ 1200 చేసిందని కుల మత రాజకీయాలు చేస్తు విద్వేషాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు.ఇల్లందు నియోజకవర్గంలో ఒకప్పటి అభివృద్ధిని ఇప్పటి అభివృద్ధిని చూడాలని సి.సి రోడ్డు లేని పల్లెగాని గ్రామంగాని నేడు లేవని వచ్చే ఎన్నికలలో అభివృద్ధిని ఓటు వేయాలని ఆమె కోరారు.ఈ కార్యాలయంలో గార్ల మండల ఎంపిపి మూడు శివాజీ చౌహాన్, గార్ల సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, తహశీల్దారు రాము, ఎంపిడిఒ రవీందర్, గార్ల ఎంపిటీసి శీలంశెట్టి రమేష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గార్ల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, రైతు బంధు మండల కన్వర్టర్ పానుగంటి రాధాకృష్ణ, కోఆప్షన్ సభ్యులు ఖదీర్ బాబా, సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు మోతీలాల్ వివిధ గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, ఎంపిటీసిలు,బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు, ప్రజా ప్రతినిధులందరికీ ఆరోగ్య మహిళ పరీక్షలు నిర్వహించాలి

## – జిల్లా కలెక్టర్ శశాంక



**కురవి, ఏప్రిల్ 4 (మనం న్యూస్) :** ఆరోగ్య మహిళ స్క్రీనింగ్ పరీక్షలను ఉద్యోగులకు, ప్రజాప్రతినిధులందరికి ముందుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు.మంగళవారం కలెక్టర్ కురవి మండలంలో విస్తృతంగా పర్యటించి పదవతరగతి పరీక్ష కేంద్రాల తనిఖీ, కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణ, మనఊరు..మనబడి అభివృద్ధి పనులు,నర్సరీ లతో పాటు ఆరోగ్య మహిళ కార్యక్రమం లను సందర్శించి పరిశీలించారు.ముందుగా కురవిలో ఏకలవ్య మోడల్ స్కూల్ లో నిర్వహిస్తున్న 10వ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు.కురవి మండలంలోని బాల్యా తండాలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమం ను సందర్శించారు. నిర్వహణపై అధికారులకు సూచనలిస్తూ...శిబిరం నిర్వహణపై అనుకూలమైన స్థలాన్ని ఎంపిక చేయాలని సర్పంచ్ శ్రీనివాస్ కు సూచించారు. మంచి వాతావరణం ఉండాలని, ప్రజలకు అనుకూలంగా ఉండాలన్నారు. అనంతరం నేరడలో ప్రైమరీ స్కూల్ లో చేపడుతున్న మన ఊరు..మనబడి అభివృద్ధి పనుల నాణ్యతను పరిశీలిస్తూ ...పనులు వేగవంతం చేయాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.అదే గ్రామం లోని నర్సరీని సందర్శించారు. మొక్కల ఎదుగుదల పరిశీలించాలని, వేసవిలో ఉష్ణోగ్రత కు తట్టుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఎంపిపి పద్మ రవినాయక్, నేరడ సర్పంచ్ గుండోజు శ్రీనివాస్, విద్యా శాఖ అధికారి రామారావు, ఉప వైద్యాధికారి ఉమా గౌరీ, పంచాయతీ రాజ్ డి.ఈ.మహేష్, తహసీల్దార్ ఇమ్మనియెల్, ఎంపిడిఓ సరస్వతి, విద్య శాఖ అధికారులు బుచ్చయ్య, శ్రీరాములు, సుధాకర్ తదితరులు ఉన్నారు

# వైకుంఠధామానికి దారి సౌకర్యం కల్పించాలి

## – యువజన కాంగ్రెస్ నాయకులు గోస్ నగేష్

**గార్ల, ఏప్రిల్ 4 (మనం న్యూస్) :** గార్ల మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలోని వైకుంఠధామానికి దారి సౌకర్యం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు గోస్ నగేష్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపాలపురం గ్రామ ప్రజల పరిస్థితి అంగట్లో అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా తయారైందని అన్నారు. జీవితంలో ఎన్నో కష్టనష్టాలను అనుభవించిన మనిషి చివరకు మరణిస్తే అంతిమంగా స్మశాన వాటికకు చేరుకునేందుకు రోడ్డు మార్గం లేక గ్రామ ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఎవరైనా అనుకోకుండా మృతిచెందితే వారి అంతక్రియలు పూర్తి చేయడానికి వైకుంఠధామానికి వెళ్లేందుకు సరైన దారి లేదని స్మశాన వాటిక చుట్టూ పంట పొలాలు ఉండటం చేత పొలాల మీదుగా తీసుకెళ్ళేందుకు రైతులు నిరాకరించడంతో సతమతమవుతూ గత్యంతరం లేక చివరకు రోడ్డు ప్రక్కనే ఖననం చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వాలు పాలకులు మారుతున్న గ్రామంలోని స్మశాన వాటికకు సరైన దారి కల్పించడంలో



విఫలమవుతున్నారని ఆరోపించారు. అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న స్పందించడం లేదని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వైకుంఠ ధామానికి వెళ్లే రోడ్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనియెడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు.

# మనం మహబూబాబాద్



# సిమెంటు కోర్టు మంజూరు చేయాలని ఎమ్మెల్యే హరిప్రియకు క్రీడాకారుల వినతి

**గార్ల, ఏప్రిల్ 4 (మనం న్యూస్) :** గార్ల పట్టణ కేంద్రంలో శిధిలావస్థలో ఉన్న బాస్కెట్ బాల్ కోట్టుకు సిమెంటు కోర్టు మంజూరు చేసి గార్లలో అంతరించిపోతున్న బాస్కెట్ బాల్ క్రీడను బ్రతికించాలని బాస్కెట్ బాల్ సీనియర్ క్రీడాకారుడు జయశంకర్ క్రీడాకారులు ఇల్లందు శాసన సభ్యురాలు హరిప్రియను కోరారు. మంగళవారంనాడు స్థానిక రైతు వేదికలో గార్ల మండల బాస్కెట్ బాల్ క్రీడాకారులు కలసి బాస్కెట్ బాల్ కోర్టులో సిమెంట్ కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే హరిప్రియకు వినతిపత్రం అందజేయగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో చర్చించి సిమెంట్ కోర్టు ముంజూరు చేయిస్తానని హమీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు శేఖర్, రాము, ఉమేష్,పవన్ కుమార్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# 'మెగా హెల్త్ క్యాంప్'ను సద్వినియోగం చేసుకోవాలి

## – నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి



**పెద్దవంగర, ఏప్రిల్ 4 (మనం న్యూస్) :** మెగా హెల్త్ శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి అన్నారు, మండలంలోని వడ్డేకొత్తపల్లి గ్రామంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ (జాతీయ మానవ హక్కుల సంఘం) ఫౌండర్ అండ్ చైర్మన్ ఆదేశాల మేరకు ములుగు జిల్లా హ్యూమన్ రైట్స్ సభ్యులు మరియు డాక్టర్ల సహకారంతో పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి మరియు మండల సంఘం సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం రోజున ఉదయం 6:30 గంటల నుండి మెగా హెల్త్ క్యాంపు శిబిరాన్ని నిర్వహించబడునన్నారు, గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు హెల్త్ చెకప్ చేసుకుని మందులు తీసుకోవాలన్నారు, ఇలాంటి సదావకాశం ఎప్పటికి రాదు కనుక ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు,ప్రతి ఒక్కరు ఏమీ తినకుండా కాలి కడుపుతో వచ్చి దాదాపు 33 రకాల టెస్టులు చేయించుకోవచ్చని సూచించారు, నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో ఎన్నో మరెన్నో సేవలను అందిస్తున్నామని ఇలాంటి టెస్టులు లకు హాస్పిటల్స్ లో దాదాపు మూడు నుండి నాలుగు వేల రూపాయలు ఖర్చువుతుందని, మేము నిర్వహించబోయే హెల్త్ క్యాంపులో ఉచితంగానే సమాజసేవహితం నిర్వహిస్తున్నామని తెలిపారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి, ఏప్రిల్ 4(మనం న్యూస్) :** అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను సత్తుపల్లి నియోజకవర్గంలో అన్నిచోట్ల ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు. హైదరాబాదులో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వేడుకల్లో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొంటున్నట్లుగా, నియోజకవర్గంలో మండలాలలోని నాయకత్వం అన్నిచోట్ల ఘనంగా నిర్వహించాలన్నారు. దేశానికి వారు చేసిన సేవలకు నిదర్శనంగా ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించి వారికి నివాళులర్పించాలన్నారు.....

# ప్రశ్నా పత్రాల లీకేజీ కాకుండా అప్రమత్తంగా ఉండాలి....

- పరీక్షా కేంద్రాల ప్రాంతాల్లో కఠినంగా 144 సెక్షన్ అమలు
- పరీక్షా కేంద్రాలో ఎవరికి సెల్ ఫోన్ అనుమతించవద్దు
- అక్రమాలకు పాల్పడిన ప్రభుత్వ ఉద్యోగులపై కఠిన చర్యలు
- 10వ తరగతి పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి






**మహబూబాబాద్, ఏప్రిల్ 4 (మనం ప్రతినిధి):** రాష్ట్రంలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షల్లో ప్రశ్నా పత్రాల లీకేజీ సంఘటనలు పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉంటూ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి 10వ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ₹ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ శశాంక, ఎస్పీ శరద్ చంద్ర పవార్, అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి పాల్గొన్నారు.మంత్రి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ లు పోలీస్ కమిషనర్,ఎస్పీలు అప్రమత్తం కావాలని, కట్టుదిట్టమైన ఏర్పాట్లు తీసుకోంటూ పరీక్షలు నిర్వహించాలని మంత్రి తెలిపారు.10వ తరగతి పరీక్షల నిర్వహణ లో దాదాపు 57 వేల మంది విధులు నిర్వహిస్తున్నారని, పరీక్ష వ్రాసే పిల్లలకు ధైర్యం చెప్పాలని మంత్రి తెలిపారు.పరీక్షా కేంద్రాల ప్రాంతాల్లో అత్యంత కఠినంగా 144 సెక్షన్ అమలు చేయాలని, ప్రతి పరీక్షా కేంద్రంలో సెక్యూరిటీ టైట్ చేయాలని, పరీక్షా కేంద్రాల లో సెల్ ఫోన్ లను అనుమతించ రాదని, ఉన్నతాధికారులు సైతం సెల్ ఫోన్ తీసుకోని వెళ్ళవద్దని తెలిపారు. 10వ తరగతి జవాబు పత్రాల రవాణా సమయంలో స్థానిక పోస్టల్ అధికారులకు అవసరమైన భద్రత సహకారం అందించాలని తెలిపారు. పరీక్షలు సజావుగా జరిగే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, జిల్లాలో పోలీసుల ఆధ్వర్యంలో అదనపు పేట్రోలింగ్ ఏర్పాటు చేయాలని, క్షేత్రస్థాయి వరకు ఎక్కడా అలసత్వం జర్గకుండా అప్రమత్తం వహించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలోని పరీక్ష కేంద్రాలలో ఎలాంటి సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ కట్టుదిట్టంగా అమలు చేయాలని, పరీక్షా కేంద్రాల్లోకి ఎవ్వరికీ సెల్ ఫోన్ అనుమతించవద్దని, జవాబు పత్రాల తరలింపు కోసం పోస్టల్ అధికారులకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా విద్యా శాఖాధికారి రామారావు, విద్యా శాఖ అధికారి శ్రీరాములు పాల్గొన్నారు.

# గ్రామాల్లో స్వచ్ఛ భారత్ పాటించాలి

- జాతీయ స్థాయిలో మరిపెడకు గుర్తింపు రావాలి
- మరిపెడ ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్



**మరిపెడ, ఏప్రిల్ 4 (మనం న్యూస్):** మరిపెడ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛభారత్ పూర్తిగా అమలు చేయాలని, జాతీయ స్థాయిలో మరిపెడ మండలాన్ని ఉత్తమ మండలంగా నిలిచేలా పని చేయాలని మరిపెడ ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్ అన్నారు. సోమవారం వారు మండలంలోని గిరిపురం రైతు వేదికలో స్వచ్ఛభారత్ మిషన్ రెండో దశలపై జిల్లా డీఆర్డీఏ అధికారుల ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరుగనున్న శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు మండలంలోని గ్రామలలో ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ప్రతి గ్రామంలో మరుగుదొడ్లను నిర్మించి వాటిని వినియోగించేలా అవగాహన కల్పించాలని, బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని తడి, పొడి చెత్తను వేరు చేసి, రోజువారీగా సేకరించి సెగ్రిగేషన్ షెడ్ కు తరలించాలని, గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాలు వేయరాదని సూచించారు. ఇందులో భాగంగా మొదటి రోజు మంగళవారం స్వచ్ఛభారత్ మిషన్ రెండవ దశలో చేయవలసిన వివిధ రకాల కార్యక్రమాలు ఓడిఎఫ్ సుస్థిరత తడి చెత్త పొడి చెత్త నిర్వహణ వ్యర్థనీరు ప్లాస్టింగ్ వ్యర్థాల నిర్వహణ మెలకువలా గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా స్వచ్ఛభారత్ మిషన్ కోఆర్డినేటర్, స్వచ్ఛభారత్ మిషిన్ కన్సల్టెంట్ శ్రవణ్, ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ కమ్యూనికేషన్ రవి కుమార్, వివరించారు. గ్రామపంచాయతీలో చెయ్యవలసిన శానిటేషన్ ప్లాన్ గురించి ఎంపీడీవో ధన్ సింగ్ వివరించారు. రెండవ రోజు గ్రామ సందర్శన గ్రామ శానిటేషన్ ప్లాన్, ఇంకుడు గుంత, మరుగుదొడ్డి గురించి టెక్నికల్ ట్రైనింగ్ పై శిక్షణ ఇవ్వనున్నారు. మూడవరోజు గ్రామపంచాయతీ శానిటేషన్ ప్లాన్ తయారుచేసి మండలంలో సమర్పించాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమంలోఇన్చార్జి డీపీవో, ఎంపీడీవో ధన్సింగ్, మండల ప్రత్యేక అధికారి సుధాకర్, ఎంపీఓ పూర్ణచందర్ రెడ్డి, ఏపీవో మంగమ్మ, డోర్నకల్ ఎం పి వో మునవర్ బేగ్, రామకృష్ణ, ప్రోగ్రాం పర్యవేక్షకులు ఆదాం, ఏపీవో మంగమ్మ, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఉపయోగార్థం పనులనే ప్రతిపాదించాలి : కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్, ఏప్రిల్ 4 (మనం ప్రతినిధి):**ప్రజలకు ఉపయోగ కరమైన పనులను మాత్రమే ప్రతిపాదించాలని జిల్లా కలెక్టర్ శశాంక.కోరారు. మంగళవారం ఐ.డి.ఓ.సి. లోని కలెక్టర్ సమావేశ మందిరంలో డోర్నకల్ శాసన సభ్యులు డి.ఎస్.రెడ్యా నాయక్ సమక్షంలో డోర్నకల్, మరిపెడ మున్సిపాలిటీలలో చేపట్టే అభివృద్ధి పనులు పై సంబంధిత మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్లు, మున్సిపల్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు విద్యుత్ శాఖ అధికారులు మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు లతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగార్థమైన పనులను చేపట్టాలన్నారు సిసి రోడ్లు డ్రైనేజీలు అవసరం అన్నారు అలాగే విద్యుత్ త్రాగునీరు అవసరాలకు నిధులు ఖర్చు చేయవచ్చు అన్నారు . పట్టణ సుందరీకరణ పనులలో ఆలోచన చేయాలని ఆర్చులకు జంక్షన్ లకు ఖర్చు పెట్టే విషయంలో అవసరం మేరకే ఖర్చు చేయాలన్నారు. ప్రజా మరుగుదొడ్ల సులబ్ కాంప్లెక్స్ లు అవసరమన్నారు ఇంటర్నల్ రోడ్స్ చేపట్టాలన్నారు మున్సిపాలిటీ కార్యాలయాలు కూడా అవసరమని కౌన్సిల్ సమావేశాలకు హాలు నిర్మాణంతో సహా చేపట్టాలన్నారు ట్రాక్టర్లు ట్యాంకర్లు అవసరం మేరకు కొనుగోలు చేయాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో కలెక్టర్ అభిలాష అభినవ్ మున్సిపల్ ఇంజనీర్ రంజిత్ మిషన్ భగీరథ అధికారులు సురేందర్ కృష్ణారెడ్డి విద్యుత్ శాఖ అధికారి నరేష్ మున్సిపల్ కమిషనర్లు రాజు శ్రీనివాస్ మున్సిపల్ చైర్మన్లు వీరన్న సింధూర కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల చట్టాల అమలుకు దశల వారి పోరాటం : తుడుం దెబ్బ



**కొత్తగూడ, ఏప్రిల్ 4 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రము లోని ఆదివాసీ ప్రజల సమస్యల పరిష్కారం తో పాటు భారత రాజ్యాంగం లోని 5 వ షెడ్యూల్ లో పొందపర్చిన 1/70, పేసా, అటవీ హక్కుల చట్టం ను అమలుచేయాలనీ షెడ్యూల్ ఏరియా లో వలస వాద గర్జనేతరులు నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను తొలిగించాలని ఇందుకోసం ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ, మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో దశల వారి పోరాటం కొనగిస్తామని మంగళవారం రోజున కొత్తగూడ మండల కేంద్రంలో ని గ్రామపంచాయతీ ఆవరణలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలూరి రాజు అధ్యక్షతన జరిగిన సమావేశం లో తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ పాల్గొని మాట్లాడుతూ ఆదివాసీ ల ప్రాంతం లో ఆదివాసీల హక్కులు, చట్టాలు అమలులో ఉండగా వలస వాదులు మాత్రం ఎదేచ్చగా ఆదివాసీల హక్కులు చట్టాలను ఉల్లంఘిస్తూ ఆదివాసీలను దోపిడీ చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీల సమస్యలను పరిష్కారం చేయకుండా ఆదివాసీలను అభివృద్ధికి దూరం చేస్తూ అక్రమంగా ఎస్టీ లుగా చలామణి అవుతున్న వర్గానికి పెద్దపీట వేసి ఆదివాసీలను అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురిచేస్తుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసులపట్ల భాద్యత రాహిత్యంగా వ్యవహరిస్తున్న తీరుకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని ఇందుకోసం ఆదివాసీలను సంఘటితం చేసి ఆదివాసీల రాజ్యాంగ హక్కులను అమలు చేసే వరకు ప్రభుత్వాల పై తుడుం మోగించాలని పిలుపునిచ్చారు ఈ సమావేశం లో రాష్ట్ర కార్యదర్శి బుర్కా యాదగిరి, సాంస్క ృతిక కార్యదర్శి ఆగబోయిన రవి, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు సువర్ణపాక బాబీ, దొర పటేల్లా సంఘం అధ్యక్షులు బీరబోయిన సమ్మయ్య,సిద్దబోయిన లక్ష్మి నారాయణ, ఈక నరేష్, పెనుక సతీష్,సిద్దబోయిన జీవన్ మునేష్, బండ సమ్మయ్య,భూ పోరాట కమిటీ అధ్యక్షులు పొడుగు రామారావు బుర్కా పవన్ లు పాల్గొన్నారు.

# పరీక్షలు సక్రమంగా నిర్వహించలేని ప్రభుత్వం

## - బిజెపి మండల అధ్యక్షులు బింగి రమేష్ యాదవ్



**మరిపెడ, ఏప్రిల్ 4(మనం న్యూస్):** రాష్ట్రంలో పరీక్షలను కూడా సక్రమంగా నిర్వహించలేని దద్దమ్మ ప్రభుత్వం ఉందని మరిపెడ మండల బీజేపీ అధ్యక్షుడు బింగి రమేష్ యాదవ్ అన్నారు. పేపర్ల లీకేజీలు జరుగుతున్న కెసిఆర్ చలనం లేదని మండిపడ్డారు. పదవ తరగతి తెలుగు, హిందీ పేపర్ లీక్ కావడం దురదృష్టకరమని అన్నారు. కొన్ని కార్పొరేట్, ప్రైవేట్ యాజమాన్యాలకు ప్రభుత్వం తొత్తుగా మారి ఇలాంటి నీచపు చర్యలకు పాల్పడుతున్నట్లు అనుమానాలు కలుగుతున్నాయని ఆయన ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వంలో పరీక్షల లీక్ సర్వసాధారణంగా మారినట్లు కన్పిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో పరీక్షలు వస్తే లీక్ ల జాతర నడుస్తోందని విమర్శించారు. పరీక్షలు కూడా సక్రమంగా నిర్వహించలేని చేతగాని ప్రభుత్వం ఇంకా కొనసాగుతుండటం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ చేతగానితనం విద్యార్థుల జీవితాలకు శాపంగా మారిందన్నారు. పేపర్ లీక్ కి ప్రభుత్వమే బాధ్యత వహించాలని, విద్యాశాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని, బాధ్యులైన వారందరనీ శిక్షించాలని డిమాండ్ చేశారు.